విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



# మనవార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET

MANA VAARTHA

Telangana | సంపుటి: 1, సంచిక: 84 | volume: 1, Issue:84 | గురువారం 23 అక్టోబర్ 2025 పేజీలు : 8 వెల : 3.00


## భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం

# రష్యా చమురు దిగుమతులపై ప్రభావం?



భారత్, అమెరికా మధ్య చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న కీలక వాణిజ్య ఒప్పందంపై చర్చలు చివరి దశకు చేరుకున్నాయి. ఈ ఒప్పందం త్వరలో ఖరారయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ ఒప్పందం కార్యరూపం దాల్చితే భారతీయ ఉత్పత్తులపై అమెరికా ప్రస్తుతం విధిస్తున్న సుంకాలను 50 శాతం నుంచి 15-16 శాతానికి గణనీయంగా తగ్గించే అవకాశం ఉందని 'మింట్' పత్రిక తన కథనంలో పేర్కొంది. అయితే, ఈ వాణిజ్య ఒప్పందంలో ఇంధనం, వ్యవసాయ రంగాలే అత్యంత కీలకమైన అంశాలుగా ఉన్నాయి. ఇందులో భాగంగా భారత్.. రష్యా నుంచి ప్రస్తుతం దిగుమతి చేసుకుంటున్న ముడి చమురు (క్రూడ్ ఆయిల్) పరిమాణాన్ని క్రమంగా తగ్గించుకోవాల్సి ఉంటుందని సమాచారం. ఈ పరిణామాల నేపథ్యంలో, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత ప్రధాని నరేంద్ర మోదీతో మంగళవారం ఫోన్‌లో చర్చలు జరిపారు. ఈ సంభాషణలో ప్రధానంగా వాణిజ్యం, ఇంధన అంశాలపై చర్చించినట్లు అధ్యక్షుడు ట్రంప్ స్వయంగా వెల్లడించారు. అంతేకాక, రష్యా నుంచి చమురు కొనుగోళ్లను పరిమితం చేస్తామని ప్రధాని మోదీ తనకు హామీ ఇచ్చారని ట్రంప్ తెలిపారు. మరోవైపు, ప్రధాని మోదీ కూడా ట్రంప్‌తో మాట్లాడినట్లు ధ్రువీకరించారు. దీపావళి శుభాకాంక్షలు తెలిపినందుకు ట్రంప్‌కు ధన్యవాదాలు తెలుపుతూ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. అయితే, చర్చించిన అంశాల వివరాలను మాత్రం ఆయన వెల్లడించలేదు. ఈ సందర్భంగా, ఉగ్రవాదంపై పోరాటంలో రెండు దేశాలు కలిసి పనిచేయాలని మోదీ పిలుపునిచ్చారు. ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంలో భాగంగా, అమెరికా నుంచి జన్యుమార్పిడి చేయని మొక్కజొన్న, సోయామీల్ దిగుమతులకు భారత్ అనుమతించే అవకాశం ఉందని తెలుస్తోంది. అలాగే, సుంకాలు, మార్కెట్ యాక్సెస్ వంటి అంశాలను ఎప్పటికప్పుడు సమీక్షించేందుకు వీలుగా ఒక ప్రత్యేక యంత్రాంగాన్ని కూడా ఈ ఒప్పందం కింద ఏర్పాటు చేయవచ్చని సమాచారం. ప్రస్తుతం వాణిజ్య చర్చలు కీలక దశలో ఉన్నందున, ఈ నెలలో జరగనున్న ఆసియాన్ (ASEAN) సదస్సులోనే ఈ ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై తుది ప్రకటన వెలువడవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. అయితే, ఈ కీలక పరిణామాలపై వ్యాఖ్యానించేందుకు భారత వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ కానీ, అమెరికా వైట్ హౌస్ కానీ వెంటనే స్పందించలేదు. రష్యా నుంచి చమురు దిగుమతులు తగ్గించుకోవాల్సిన అంశం ఈ ఒప్పందంలో భాగమైతే, అది భారతదేశ ఇంధన విధానంపై గణనీయమైన ప్రభావాన్ని చూపే అవకాశం ఉంది. మొత్తంమీద, భారత్-అమెరికా వాణిజ్య సంబంధాలలో ఈ ఒప్పందం ఒక నూతన అధ్యాయాన్ని ప్రారంభించనుంది, దీని తుది ప్రకటన కోసం దేశ ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## కాంగ్రెస్ పాలనలో అన్నదాతలు అరిగోస



మక్క కొనుగోళ్లపై కవిత విమర్శలు మక్క కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయని ప్రభుత్వం రైతు భరోసా, రుణమాఫీ ఎగ్గొట్టిన ప్రభుత్వం కల్వకుంట్ల కవిత నిజామాబాద్/హైదరాబాద్: అక్టోబర్ 22, 2025 : తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని నమ్మి ఓట్లేసిన పాపానికి అన్నదాతలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బీఆర్ఎస్ నేత, మాజీ ఎంపీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. ముఖ్యంగా, ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో ప్రభుత్వం మక్క కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు కవిత తన అధికారిక 'ఎక్స్' (గతంలో ట్విట్టర్) ఖాతా ద్వారా ప్రభుత్వాన్ని నిలదీశారు. - మద్దతు ధర కంటే రూ. 400 తక్కువకే కొనుగోలు రాష్ట్రంలో దళారులే ఏకంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, మద్దతు ధర కన్నా రూ. 400 తక్కువకు మక్కలు కొనుగోలు చేస్తున్నారని కవిత ఆరోపించారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఉందా? అన్న అనుమానం కలుగుతోందని ఆమె తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుభరోసా, రుణమాఫీ వంటి హామీలను ఎగ్గొట్టడమే కాకుండా, అన్నదాతలకు సమయానికి విత్తనాలు, ఎరువులు కూడా ఇవ్వలేకపోయిందని కవిత విమర్శించారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటను కనీసం మద్దతు ధరకు కొనుగోలు చేయలేకపోతోందని ఆమె దుయ్యబట్టారు. రాజకీయ ప్రయోజనాలు తప్ప ప్రజల వ్యథలు పట్టించుకోని ఈ ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో ప్రజల చేతిలో గుణపాఠం తప్పదని కవిత హెచ్చరించారు. రైతుల సమస్యలను తక్షణమే పరిష్కరించి, మద్దతు ధరకే మక్కలను కొనుగోలు చేయాలని ఆమె డిమాండ్ చేశారు.

## ఆసుపత్రుల నిర్మాణంపై

# సీఎం ఉన్నతస్థాయి సమీక్ష



గడువులోగా పూర్తి చేయాలని కఠిన ఆదేశాలు రాష్ట్రంలో వైద్య మౌలిక సదుపాయాలపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్మాణ పనుల పూర్తికి గడువుల నిర్దేశం పర్యవేక్షణకు ప్రత్యేక అధికారుల నియామకంహైదరాబాద్: అక్టోబర్ 22, 2025 తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ఆరోగ్య రంగ మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా, నయా ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణంతో పాటు, రాష్ట్రంలోని వివిధ జిల్లాలలో శరవేగంగా నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రులు మరియు కొత్త వైద్య కళాశాలల పనుల పురోగతిపై ఆయన బుధవారం ఉన్నతాధికారులతో సమగ్ర సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే లక్ష్యంతో చేపట్టిన ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టులన్నీ వేగవంతంగా పూర్తి చేయాల్సిన ఆవశ్యకతను ముఖ్యమంత్రి ఈ సమావేశంలో నొక్కి చెప్పారు. ఈ కీలక సమావేశం వివరాలను ముఖ్యమంత్రి తన అధికారిక 'ఎక్స్' (గతంలో ట్విట్టర్) ఖాతా ద్వారా ప్రజలకు తెలియజేశారు. - నిర్మాణ పనుల పూర్తికి గడువుల నిర్దేశం సమీక్ష సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్మాణ పనుల పూర్తికి ఖచ్చితమైన గడువులను నిర్దేశిస్తూ అధికారులను ఆదేశించారు. చారిత్రక నయా ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణాన్ని రాబోయే రెండేళ్లలో అంటే 2027 నాటికి తప్పనిసరిగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. అదేవిధంగా, రాష్ట్రంలోని ఇతర జిల్లాలలో నిర్మాణంలో ఉన్న అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు మరియు కొత్తగా ఏర్పాటు చేస్తున్న వైద్య కళాశాలల నిర్మాణ పనులు వచ్చే జూన్ నాటికి పూర్తయ్యేలా అత్యవసర చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ ప్రాజెక్టులన్నీ గడువులోగా పూర్తి కావడానికి అవసరమైన కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని ఆయన అధికారులకు సూచించారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు ఉన్నత ప్రమాణాలు కలిగిన ఉచిత వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని, తద్వారా తెలంగాణ 'ఆరోగ్య తెలంగాణ' దిశగా పయనిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అధికారులందరూ తమ బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వర్తించాలని ముఖ్యమంత్రి సూచించారు.

## రాష్ట్రవ్యాప్తంగా చెక్ పోస్టులు రద్దు



హైదరాబాద్: అక్టోబర్ 22, 2025 : తెలంగాణ రాష్ట్రంలోని రవాణా శాఖకు సంబంధించిన అన్ని చెక్ పోస్టులను తక్షణం మూసివేయాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రవాణా కమిషనర్ జిల్లా రవాణా అధికారులకు (డీటీఓ) ఈ మేరకు ఉత్తర్వులు విడుదల చేశారు. ప్రభుత్వ ఈ నిర్ణయం రాష్ట్రవ్యాప్తంగా రవాణా వ్యవస్థలో వేగం పెంచేందుకు, అవినీతిని అరికట్టేందుకు తీసుకున్న ముఖ్యమైన చర్యగా భావిస్తున్నారు. బోర్డులు, బారికేడ్ల తొలగింపుకు ఆదేశం...రాష్ట్రవ్యాప్తంగా డీటీఓలు స్వయంగా చెక్ పోస్టుల వద్ద ప్రస్తుతం ఉన్న బోర్డులను, బారికేడ్లను తొలగించే కార్యక్రమాన్ని పర్యవేక్షించాలని రవాణా కమిషనర్ ఆదేశాల్లో స్పష్టం చేశారు. చెక్ పోస్టులు మూసి వేయబడినట్టుగా కొత్త బోర్డులను ఏర్పాటు చేయాలని డీటీఓలకు సూచించారు. చెక్ పోస్టుల వద్ద విధుల్లో ఉన్న సిబ్బందిని ఎవరూ లేకుండా తక్షణమే ఉపసంహరించాలని ఆదేశించారు.

## జూ. ఎన్టీఆర్ మార్ఫింగ్ ఫొటోలపై

# సీపీ సజ్జనార్‌కు అభిమానుల ఫిర్యాదు

- పరువును దెబ్బతీసేలా పోస్టులు...




హైదరాబాద్: అక్టోబర్ 22, 2025 : ప్రముఖ తెలుగు నటుడు జూనియర్ ఎన్టీఆర్ ఫొటోలను మార్ఫింగ్ చేస్తూ, ఆయన వ్యక్తిగత ప్రతిష్ఠను, పరువును దెబ్బతీసేలా సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెడుతున్నారంటూ ఎన్టీఆర్ అభిమానులు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు అభిమానుల సంఘం నాయకుడు నందిపాటి మురళి బుధవారం హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్‌ను కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు.

## బీఆర్ఎస్ ప్రచారాన్ని వేగవంతం చేయాలి



- ఓటర్లతో ప్రత్యక్షంగా మమేకం కావాలి
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై సబితా ఇంద్రారెడ్డి సమీక్ష

హైదరాబాద్: అక్టోబర్ 22, 2025 : జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి జరుగుతున్న ఉప ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ శ్రేణులకు మాజీ హోంమంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి. సబితా ఇంద్రారెడ్డి దిశా నిర్దేశం చేశారు. బీఆర్ఎస్ కార్యకర్తలు ఓటర్లతో ప్రత్యక్షంగా మమేకం కావాలని మరియు ఇంటింటి ప్రచారాన్ని వేగవంతం చేయాలని ఆమె సూచించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల సమీక్షా సమావేశాన్ని ఆమె బుధవారం శ్రీనగర్‌కాలనీలోని తన నివాసంలో సోమాజిగూడ క్లస్టర్ ఇన్‌చార్జ్‌లతో నిర్వహించారు. బూత్ ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ, బూత్ స్థాయిలో బీఆర్ఎస్ పార్టీని పటిష్టంగా ఉంచాలని, కార్యకర్తలు కర్తవ్య నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఓటర్ల జాబితా పరిశీలనను ఈ నెల 24వ తేదీకి ముందుగా పూర్తి చేసి, తుది జాబితాను క్లస్టర్ ఇన్‌చార్జ్‌లకు సమర్పించాలని ఆమె పేర్కొన్నారు.

## మైనర్ బాలికపై అత్యాచారం:

# పోక్సో కోర్టు సంచలన తీర్పు



- బాలికను కిడ్నాప్ చేసి పలుమార్లు అత్యాచారం...

నల్గొండ: అక్టోబర్ 22, 2025 : తెలంగాణ రాష్ట్రంలోని నల్గొండ జిల్లా పోక్సో న్యాయస్థానం మైనర్ బాలికపై అత్యాచారం కేసులో సంచలన తీర్పు వెలువరించింది. ఈ కేసులో నిందితుడిగా ఉన్న గురజాల చందుకు కోర్టు 32 ఏళ్ల కఠిన కారాగార శిక్షను విధిస్తూ తీర్పునిచ్చింది. ఈ సంఘటన 2022లో జరిగింది. నిందితుడు మైనర్ బాలికను కిడ్నాప్ చేసి, పలుమార్లు అత్యాచారానికి పాల్పడినట్లు నల్గొండ రెండో పట్టణ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. అప్పటి నుంచి స్థానిక పోక్సో కోర్టులో ఈ కేసుపై వాదనలు జరిగాయి. రూ. 75 వేల జరిమానా, రూ. 10 లక్షల పరిహారం...బుధవారం పోక్సో కోర్టు ఇన్‌ఛార్జ్ న్యాయమూర్తి రోజారమణి తీర్పును వెలువరించారు. నిందితుడు గురజాల చందుకు 32 ఏళ్ల జైలు శిక్షతో పాటు, రూ. 75 వేల జరిమానాను కూడా కోర్టు విధించింది. అంతేకాకుండా, బాధితురాలికి రూ. 10 లక్షల పరిహారం అందించాలని కూడా న్యాయస్థానం తన తీర్పులో స్పష్టంగా పేర్కొంది. మైనర్ బాలికపై జరిగిన ఈ అమానుష ఘటనకు సంబంధించి నల్గొండ పోక్సో కోర్టు ఇచ్చిన ఈ కఠిన శిక్ష, ఇటువంటి నేరాలకు పాల్పడేవారికి గట్టి హెచ్చరిక పంపినట్లయింది. బాధితురాలికి పరిహారం అందించాలని ఆదేశించడం ద్వారా ఆమె పునరావాసానికి న్యాయస్థానం తోడ్పాటు అందించింది.

# ప్రమాదకరమని కనిపిస్తున్నా పట్టింపు ఏది?



**-పొదల చాటున ట్రాన్స్ ఫార్మర్...**

**జమ్మికుంట, అక్టోబర్ 22( మన వార్త ప్రతినిధి):**మున్సిపల్ పరిధిలోని శంకర్ నందన గార్డెన్స్ ప్రహరీ గోడ కు అనుకోని హనుమండ్లపల్లి రోడ్డు ప్రక్కనే ఉన్న విద్యుత్ నియంత్రణ (ట్రాన్స్ ఫార్మర్ ) చుట్టూ మొక్కలు ఏపుగా పెరిగి ట్రాన్స్ ఫార్మర్ ను కమ్మేశాయి.పొదల మరుగున ట్రాన్స్ ఫార్మర్ కనుమరుగవుతుంది. విద్యుత్ స్తంభానికి తీగ చెట్టు అల్లుకొని, విద్యుత్ తీగలను పెనవేసుకుంది. విద్యుత్ సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంది.ప్రమాదం పొంచి ఉంది.గృహాల సమీపం,ప్రక్కనే ఫంక్షన్ హాలు వుండటంతో స్థానికులు,పలు కార్యక్రమాలకు వచ్చే బంధువులు భయాందోళనకు గురవుతున్నారు.ప్రమాదమని తెలిసినా విద్యుత్ అధికారులు పట్టించు కోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రమాదం జరగక ముందే అధికారులు దృష్టి సారించిన సమస్య పరిష్కారం చేయాలని స్థానికులు,వినియోగదారులు కోరుతున్నారు.

## మూలమలుపులో ముప్పు మనవార్త వార్తపై స్పందించిన అధికారులు

**-సీతంపేట రహదారి గుంతలపై చర్యలు ప్రారంభం...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అక్టోబర్ 22 (మనవార్త ప్రతినిధి):**సుజాతనగర్ మండలం పరిధిలోని సీతంపేట రహదారిపై ప్రమాదకరంగా మారిన గుంతలపై చివరికి అధికారులు మేల్కొన్నారు. ఇటీవల "మనవార్త"లో "మూలమలుపులో ముప్పు రోడ్డుకి కోత, లోతైన గుంతలో ప్రాణాలు బలికావచ్చు" అనే శీర్షికతో వచ్చిన వార్తకు జిల్లా అధికారుల దృష్టి వెళ్లింది.వివిఆర్ వెంచర్ దగ్గర రహదారి కోతకు గురై లోతైన గుంత ఏర్పడగా, ప్రతిరోజూ వందలాది వాహనదారులు ఆందోళన వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. మనవార్తలో ఈ సమస్య ప్రచురితమైన వెంటనే సంబంధిత విభాగం అధికారులు స్పందించి, ఈరోజు జేసీబీ సాయంతో గుంతలను పూడ్చే పనులు చేపట్టారు. రెండు బొంగులు వేసి రహదారిని తాత్కాలికంగా సురక్షితంగా మార్చారు.స్థానికులు ఈ చర్యను స్వాగతిస్తూ, "మనవార్త" సమస్యను ప్రజల తరఫున వెలుగులోకి తీసుకువచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. అయితే, తాత్కాలిక పూడ్చిపనులతో కాకుండా శాశ్వత మరమ్మతులు చేయాలని, రహదారి బలహీనతకు కారణమైన వాగు ఇసుక అక్రమ రవాణాపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.ప్రజల ప్రాణాలతో ఆటలాడే నిర్లక్ష్యాన్ని ఆపాలని, సీతంపేట రహదారిని శాశ్వతంగా బలపర్చాలని స్థానికులు కోరుతున్నారు.



మనవార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA

మూలమలుపులో ముప్పు రోడ్డుకి కోత లోతైన గుంతలో ప్రాణాలు బలికావచ్చు

-సీతంపేట రహదారిపై నిర్లక్ష్యపు నిర్మాణం అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల్లో ఆగ్రహం...

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అక్టోబర్ 19 (మనవార్త ప్రతినిధి): సుజాతనగర్ మండలం పరిధిలో సీతంపేటకు వెళ్లే ప్రధాన రహదారిలోని వివిఆర్ వెంచర్ దగ్గర మూలమలుపు వద్ద రహదారి కోతకు గురై లోతైన గుంత ఏర్పడింది. ఈ మార్గంలో ప్రతిరోజూ వందలాది ద్విచక్ర, త్రిచక్ర వాహనాలు సంచరిస్తుండగా, ఆ గుంతను గమనించకపోతే ప్రాణాలు ప్రమాదంలో పడే అవకాశం ఉందని ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల కారణంగా రోడ్డు భాగం కుంగిపోవడంతో పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారింది. గత ఏడాది నిర్మించిన ఈ బ్రిడ్జి మరియు రహదారి నిర్మాణం నాణ్యత లేకుండా, బుంగ నిర్మాణం లేకుండా హడావుడిగా పూర్తిచేయడమే ఈ పరిస్థితికి కారణమని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ రహదారి ద్వారా సుజాతనగర్, సీతంపేట, బంజర సీతంపేట, రెడ్డిపాలెం, కోమటపల్లి, నిమ్మలగూడెం, మంగ్రితండా, లక్ష్మీదేవిపల్లి, గరీంపేట, రామవరం గ్రామాల ప్రజలు ప్రతిరోజూ రాకపోకలు సాగిస్తున్నారు. రోడ్డు బలహీనతకు వాగులో ఇసుక అక్రమ రవాణానే కారణమని ప్రజలు చెబుతున్నారు. వర్షాల ముందు వాగులో జేసీబీలతో ఇసుక తవ్వి, పదుల సంఖ్యలో ట్రాక్టర్లు రాత్రింబగళ్లు తిరగడం వల్ల రహదారి బలహీనమై, చివరికి కోతకు గురై లోతైన గుంతలు ఏర్పడ్డాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు తక్షణమే చర్యలు తీసుకుని గుంతలను పూడ్చి రహదారిని మరమ్మతు చేయాలని ప్రజలు కోరుతున్నారు. ప్రజల ప్రాణాలతో ఆటలాడే నిర్లక్ష్యాన్ని ఆపాలని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

epaper.manavaartha.net
20 Oct 2025 - Page 3




## అయ్యప్ప స్వాములకు నిత్యాన్నదానం ప్రారంభం

**పెబ్బేరు.అక్టోబర్ 22 (మన వార్తప్రతినిధి)** శబరిమల అయ్యప్పస్వామి అనుగ్రహం కోసం ప్రతి ఏటా "కార్తీక్ మాస పర్వదినం" పురస్కరించుకొని అయ్యప్ప స్వామి దీక్షలు ప్రారంభమవుతాయి.దీక్ష స్వీకరించిన స్వాములకు ఆలయ కమిటీ సభ్యులు వసతులు సమకూరుస్తారు.అందులో భాగంగానే వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో మాలధారణ స్వీకరించిన స్వాములకు బుధవారం నుంచి "మకర జ్యోతి" జనవరి 14వతేది వరకు "నిత్య అన్నదానం" ఉంటుందని ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు.ఆలయ కమిటీ సభ్యుల సౌజన్యంతో శ్రీ లలితా త్రిపుర సుందరి దేవి అమ్మవారికి నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమం అనంతరం అయ్యప్ప స్వాములకు ఆలయ కమిటీ సభ్యులు అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేశారు.ఇతర ప్రాంతాల నుంచి వచ్చే అయ్యప్ప స్వాములకు కూడా అన్న ప్రసాద వితరణ ఉంటుందని ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గురుస్వాములు, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.



## ఘనంగా అష్ఫాఖుల్లా ఖాన్ జయంతి...

**పెబ్బేరు.అక్టోబర్ 22 (మన వార్త ప్రతినిధి)** అష్ఫాఖుల్లా ఖాన్ జయంతిని పెబ్బేరుచౌరస్త లో బుధవారం ఘనంగా జరుపు కున్నారు. అయన చిత్ర పటానికి పులా మాలలు వేసి ఘననివాళి అర్పించారు.ఈ సందర్భంగా రాష్ట్ర అవాజ్ కమిటీ అధ్యక్షులు ఎండీ జబ్బార్ మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్ర పోరాటములో అష్ఫాఖుల్లా ఖాన్ త్యాగం గురించి వివరించారు.దేశ సమగ్రతకు పాటుపడినమహనీయుడని, బ్రిటిష్ ప్రభుత్వానికి వెతిరేకంగా విప్లవ ఉద్యమం చేసిన ఉక్కు. మనిషిగా అభివర్ణించారు.ఉత్తరప్రదేశ్ లోని షాజహాన్ పూర్ గ్రామంలో జమిందర్,సంపన్న కుటుంబం లో పుట్టినమహనీయుడు అని ఉన్నత చదువులు చదివి కవిగా చరిత్రకుఎక్కరాని పరాయి పాలకులపైవెతిరేకంగా తన కవిత్వం లో రాశారాని విప్లవ ఉద్యమం వైపు ఆకర్షతులై హిందూస్తాన్ రిపబ్లి కన్ అసోసియేషన్లో చేరి కొన్ని పోరాల లో చురుకుగా పాల్గొన్నారాని, వివరించారు. పట్టుదల. విప్లవ్వద్యమం పట్ల నిబద్ధత కలిగిన అయన 27 సంవత్సరాలకే ఉరి కోయ్య లకు ఎక్కారు, ఉరి తడును స్వయంగా తన మెడ లో వేసుకున్న మహా మనిషి అష్ఫాఖుల్లా ఖాన్ గా అభివర్ణించారు. ఈ కార్యక్రమం లో జిల్లా అవాజ్ కమిటీ కార్యదర్శి ఎండీ పెద్ద ఖాజా,అవాజ్ మండలం కమిటీ అధ్యక్షులు అబ్దుల్ హుస్సేన్. మాజీ కో అప్షన్ ఎండి ముస్తాక్, ఉపాధ్యక్షులు నిజమోద్దీన్, అర్భబ్, మొహమ్మద్ ఖతల్ భాయ్,పట్టణ అవాజ్ కమిటీ అధ్యక్షులు ఎండీ బద్రుద్దీన్ ఎంఐఎం అధ్యక్షులు ఎండీ అఫ్రోజ్, బాషా ఆర్టీఓ ఏజంట్, అతీఖ్ పాషా.రహుల్ జావీద్, మొయిన్, ఏక్బాల్.ఖాయూమ్ తదితరులు పాల్గొన్నారు.



## నేడు రేపాల గ్రామ వెలుగు నాట్య మండలి ఆధ్వర్యంలో కేఎల్ నరసింహారావు జయంతి వేడుకలు



**మునగాల అక్టోబర్ 22(మన వార్త ప్రతినిధి)** కేఎల్ నరసింహారావు 101వ జయంతి ఉత్సవాలు గ్రామ వెలుగు నాట్యమండలి రేపాల వారి ఆధ్వర్యంలో నేడు మునగాల మండలం రేపాల గ్రామంలోని గ్రంథాలయంలో నిర్వహించడం జరుగుతుందని రేపాల గ్రామ వెలుగు నాట్యమండలి అధ్యక్ష, కార్యదర్శులు మొగిలిచర్ల సత్యనారాయణ,సారిక పెద్దరామయ్య,కేఎల్ ట్రస్ట్ సభ్యులు బుధవారం రేపాలలో ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు.ఈ జయంతి కార్యక్రమానికి మండల వ్యాప్తంగా ఉన్న కళాకారులు, కళా అభిమానులు,రేపాల గ్రామ వెలుగు నాట్యమండలి సభ్యులు,సీనియర్ కళాకారులు,గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొని జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.

## జాబ్ మేళా ను మునగాల మండలం వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి



**మునగాల అక్టోబర్ 22(మన వార్త ప్రతినిధి)** ఈ నెల 25న హుజూర్ నగర్ జరగనున్న మెగా జాబ్ మేళాను మునగాల మండల వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి బుధవారం ఒక ప్రకటనలో మునగాల ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు.ఈ మెగా జాబ్ మేళాలో సుమారు 150 కంపెనీలు పాల్గొని, 5000 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నాయని ఆయన తెలిపారు.ఈ అవకాశాన్ని మునగాల మండల వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

### విద్యార్థులకు పోలీసు శాఖ పనితీరు, ట్రాఫిక్ నియమాలపై 'ఓపెన్ హౌస్'

## సమాజంలో బాధ్యత గల పౌరులుగా మారేందుకు పునాది: ఇన్స్పెక్టర్ వీరా ప్రసాద్

**వేములవాడ అక్టోబర్ 22 ( మన వార్త ప్రతినిధి)**వేములవాడ ?పోలీస్ స్టేషన్లో ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వీరా ప్రసాద్, ఆర్ఎస్ఐ రాజు మరియు ఇతర సిబ్బందితో కలిసి విద్యార్థుల కోసం 'ఓపెన్ హౌస్' కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం విద్యార్థులకు పోలీసు శాఖ యొక్క పనితీరు, విధులు మరియు ముఖ్యంగా ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించడమే.ఈ సందర్భంగా, పాఠశాల విద్యార్థులు పోలీస్ స్టేషన్ను సందర్శించారు. పోలీసులు నిర్వర్తించే విధులు, వారి బాధ్యతలు, నేర నివారణకు వారు తీసుకునే చర్యల గురించి అధికారులు విద్యార్థులకు వివరంగా తెలియజేశారు.?అలాగే, రోడ్డు భద్రతపై ప్రత్యేక దృష్టి సారించి, ట్రాఫిక్ నియమాలు, వాటిని పాటించాల్సిన ఆవశ్యకత మరియు రోడ్డు ప్రమాదాలను నివారించే పద్ధతులను ప్రదర్శనలు మరియు చర్చల రూపంలో వివరించారు.?ఈ 'ఓపెన్ హౌస్' ద్వారా పిల్లలలో చిన్ననాటి నుంచే పౌర బాధ్యతా భావం మరియు భద్రత పట్ల అవగాహన పెంచే ప్రయత్నం జరిగింది. విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఎంతో ఉత్సాహంగా పాల్గొని, పోలీసు అధికారులను తమ సందేహాలను అడిగి నివృత్తి చేసుకున్నారు.?ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ వీరా ప్రసాద్ మాట్లాడుతూ, "ఇలాంటి అవగాహన కార్యక్రమాలు పోలీసుల మరియు ప్రజల మధ్య నమ్మకాన్ని పెంచడంలో కీలక పాత్ర పోషిస్తాయి. నేటి విద్యార్థులు భవిష్యత్ తరాలకి బాధ్యత గల పౌరులుగా మారేందుకు ఇవి బలమైన పునాది అవుతాయి" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో ఆర్ఎస్ఐ రాజు మరియు సిబ్బంది కృషిని ఆయన అభినందించారు.




## రైతు ఆవేదనను అర్థం చేసుకునే అధికారులు లేరా..!

**-అడుగడుగునా మోసం నిలువెల్లా దోపిడి...**

**-ప్రశ్నించడమే పాపమా...**

**-పత్తి రైతులను మోసం చేస్తున్న దళారులు...**





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 22 (మన వార్త ప్రతినిధి)**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలం లో సుజాతనగర్ లో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రం ( ప్రైవేట్) లో ఏం జరుగుతుంది. ప్రశ్నించిన వారిపై తిరుగుబాటు చేస్తున్నట్టు ప్రజలలో గుసగుసలు, ఆరు కాలాలు చెమటూర్చి పండించిన పత్తి పంటను మార్కెట్లో అమ్ముదామని వస్తే నిలువెత్తు దోపిడీ చేస్తున్నారు దళారులు ఒకవైపు దళారులది మోసం అయితే ఇంకొక వైపు తూకం వేయడంలో భారీ అవకతవకలు. తగిన గిట్టుబాటు ధర లభించక రైతు లబోదిబోమంటున్న వైనం సుజాతనగర్ లో కనబడుతుంది. సుజాతనగర్ లో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు ప్రైవేట్ కేంద్రాలకు సరైన అనుమతి పత్రాలు ఉన్నాయని రైతులలో అసహనం వ్యక్తం అవుతుంది. అయినా సరే తప్పని పరిస్థితుల్లో పత్తిని విక్రయించాల్సిన పరిస్థితి రైతులలో ఏర్పడుతుంది ఎంతో పెట్టుబడి పెట్టి పండించిన పంటకు పంట చేతికి వచ్చే సమయంలో అకాల భారీ వర్షాలు రావడం వలన పత్తికి సరైన దిగుబడి రాక తడిసిన పత్తిని మార్కెట్లో సరైన విలువకు విక్రయించలేక రైతులలో కన్నీరు కనబడుతుంది. అప్పులు తీర్చలేక రైతు ఆవేదన చెందుతున్నారు.ఇటీవల కాలంలో ఓ రైతు తన చేలో పండిన పత్తిని పత్తి కొనుగోలు కేంద్రం వద్దకు తీసుకురాగా సరైన గిట్టుబాటు ధర పలకకపోగా వే బ్రిడ్జి కాటావేగా తూకంలో తేడా వచ్చిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు తనకు జరిగిన అన్యాయం ఎవరికీ చెప్పాలో అర్థం కాక అయోమయంలో పడి పోయాడు. ఎన్ని రైతు మోసాలు జరుగుతున్న జిల్లా అధికారుల పనితీరు ఈ వ్యవస్థలపై ఎలా పనిచేస్తుందో అర్థం చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొన్నది. రోజు జరుగుతున్న మోసాలపై తక్షణమే అధికారులు స్పందించి వే బ్రిడ్జి కాటాల కొలతలను పరిశీలన చేసి తగు చర్యలు వారిపై తీసుకోవాల్సిందిగా పలువురు రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## గిరి ప్రదక్షిణలో పాల్గొన్న ప్రభుత్వ విప్...

**-ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య...**

**యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్ / 22 / మన వార్త జిల్లా ప్రతినిధి** తెలంగాణ తిరుమల తిరుపతి దేవస్థానంగా ప్రసిద్ధిగాంచుతున్న యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి జన్మ నక్షత్రం స్వాతి సందర్భంగా బుధవారం రోజు వేకువ జామున గిరి ప్రదక్షిణలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య , జిల్లా కలెక్టర్ హనుమంత రావు పాల్గొన్నారు. ముందుగా స్వామివారి పాదాల వద్ద ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గిరి ప్రదక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. గిరిప్రదక్షిణ అనంతరం ఆలయంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తర్వాత ఆలయ అర్చకులు ప్రత్యేక ఆశీర్వచనం చేయగా ఆలయ అధికారులు లడ్డు ప్రసాదాన్ని అందజేశారు.



## పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు సన్మాన కార్యక్రమం...



**హుజురాబాద్, అక్టోబర్ 22( మన వార్త)** హుజురాబాద్ శాలపల్లి గ్రామంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర చేనేత ఐక్యవేదిక సలహాదారులు జడల ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై పారిశుద్ధ్య కార్మికుల సేవ తత్పరతను ప్రశంసించారు.పారిశుద్ధ్య కార్మికులను శాలువాతో సన్మానించి స్వీట్లు అందజేశారు. పద్మశాలి సంఘం అధ్యక్షులు వేముల రమేష్ పాల్గొని కార్మికుల సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పద్మశాలి సంఘం అధ్యక్షులు జడల శ్రీనివాస్ మరియు సంఘ గౌరవ అధ్యక్షులు ఆడెపు పోచమల్లు ,జడల అశోక్ కుమార్ మరియు సంఘ సభ్యులు జడల సుధాకర్ ,దుస్స సతీష్ ,జడల రాజేశం , కొక్కుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# విస్తృతంగా కార్డన్ సెర్చ్ ఆపరేషన్

**-టూ టౌన్ సిఐ ప్రతాప్ ఆధ్వర్యంలో చైతన్యం అవగాహన...**
**-పాల్గొన్న డి.ఎస్.పి అబ్దుల్ రెహమాన్...**

**భద్రాది కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 22 (మన వార్త ప్రతినిధి)**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ ఎస్.పీ. రోహిత్ రాజు, ఐపీఎస్ ఆదేశాల మేరకు చైతన్యం అవగాహన కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉదయం ఎస్ హెచ్ ఓ ప్రతాప్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రశాంత్ నగర్, మేషన్ కాలనీ ప్రాంతాలలో విస్తృతంగా కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ తనిఖీల్లో డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ ఆధ్వర్యంలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్, సబ్ ఇన్‌స్పెక్టర్లు, కానిస్టేబుళ్లు, హోమ్‌గార్డులు బృందాలుగా విభజించి పాల్గొన్నారు. పోలీసులు ఇళ్లలో, అద్దె గదుల్లో అనుమానాస్పద వ్యక్తులను విచారించి, వాహనాల రిజిస్ట్రేషన్ పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్‌లు,వ్యక్తుల ఐడెంటిటీ పత్రాలను పరిశీలించారు. ఆకస్మిక తనిఖీల్లో పట్టుబడినవి సరియైన పత్రాలు లేని 100 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకోగా, ?25,000 విలువైన అక్రమ మద్యం బాటిల్స్, ?10,000 విలువైన గుట్కా ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నారు. తనిఖీలు అనంతరం మేషన్ కాలనీలో గ్రామస్తులతో ప్రత్యేక అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చుంచుపల్లి అన్నపురెడ్డిపల్లి లక్ష్మీదేవి పల్లి సుజాతనగర్ చంద్రుగొండ సిఐలు ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.




## బాధితులను భయ పెట్టడం మాని ఆస్తులను ధ్వంసం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

**జహీరాబాద్, అక్టోబర్ 22 (మన వార్త):** ఐడిఎస్ఎంటి ప్లాట్ల లబ్ధిదారులను భయ పెట్టడం మాని వారికి న్యాయం చెయ్యాలని, ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని జహీరాబాద్ పురపాలక సంఘం మాజీ కౌన్సిలర్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నామా రవికిరణ్ అధికారులను కోరారు.



కొంత కాలంగా ఐడిఎస్ఎంటి కాలనీ లో జరుగుతున్న అయోమయ పరిస్థితిని గుర్తు చేస్తూ రవికిరణ్ మీడియాతో మాట్లాడారు. బాధితులను కేసులతో భయ పెడితే, రెట్టింపు ఉత్సాహంతో న్యాయ పోరాటం చేస్తారని తెలిపారు. బాధితుల పక్షాన నిలబడితే పోలీసు కేసులు పెట్టి భయ పెట్టడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రభుత్వ నిధులతో చేసిన మురికి కాలువల నిర్మాణం, రోడ్లు, మంజీర నీటి పైపులు లాంటి అభివృద్ధి పనులను ధ్వంసం చేస్తున్న వ్యక్తులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని, పైగా ప్రభుత్వ నిబంధనలకు లోబడి కొన్న ప్లాట్ల లబ్దిదారులకు న్యాయం చేయక పోగా, వారిని బెదిరించడం బాధాకరం అన్నారు. బాధితుల ఇండ్లను, ప్లాట్లను ధ్వంసం చేస్తూ, కంచె నిర్మించి వారి అధీనంలోకి తీసుకోవడం ఆపాలని, బాధితులకు రక్షణ కల్పించాలని మున్సిపల్ కమిషనర్ కు, ఆర్డిఓ కు, కలెక్టర్ కార్యాలయంలో వినతులు సమర్పించడం జరిగిందని అన్నారు. సమావేశంలో నాయకులు వెంకటేశం గుప్తా, బాధితులు రియాజుద్దీన్ , అలీముద్దీన్, పండరి, శ్రీనివాస్, విట్టల్, లాల్ ఖాన్, అక్బర్, అరుణ్, ముజాహిద్ తదితరులు పాల్గొన్నారు.

# మాతృ మరణాలపై సమీక్ష సమావేశం...

**-మరణాలపై గర్భిణీ స్త్రీలు ప్రత్యేక శ్రద్ధ చూపాలి...**
**-గర్భిణీలకు సూచనలను సలహాల తోపాటు చికిత్స అందించాలి...**
**-వైద్య ఆరోగ్యశాఖ వైద్యులను సిబ్బందిని ఆదేశించిన జిల్లా కలెక్టర్...**

**యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్ / 22 / మన వార్త జిల్లా ప్రతినిధి** జిల్లాలో మాతృ మరణాలు జరగకుండా గర్భిణీ స్త్రీల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించి గర్భిణీలకు తగు సూచనలు , సలహాలు , చికిత్స అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు వైద్య ఆరోగ్యశాఖ వైద్యులకు , సిబ్బందిని ఆదేశించారు. బుధవారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో మాతృ మరణాలపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో అయన పాల్గొని సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మాతృ మరణాలు సంభవించకుండా గర్భిణీ స్త్రీల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. గర్భిణీ స్త్రీల ( జనన పూర్వ , సంరక్షణ సేవలు) మెరుగుపరచాలని , గర్భిణీ స్త్రీల ఆరోగ్యం పై ఏఎన్ఎంలు , ఆశా వర్కర్లు ఫాలో అప్ చేయాలన్నారు. హై రిస్క్ గర్భిణీ స్త్రీలను గుర్తించి వారి వైద్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. జిల్లాలో జరిగిన మాతృ మరణాలలో 4 మాతృ మరణాలపై సమీక్ష జరిపారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారులు , సిబ్బంది గర్భిణీ స్త్రీల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని , సరైన సమయంలో చికిత్సలు అందించి ఇకముందు మాతృమరణాలు జరగకుండా చూడాలని ఆదేశించారు. గర్భిణీ స్త్రీలకు సకాలంలో వ్యాక్సినేషన్ కూడా నిర్వహించాలని కోరారు. ఏఎన్ఎం , ఆశా గృహ సందర్శన చేసి గర్భిణీ స్త్రీల నమోదు సకాలంలో చేసి వారికి వ్యాక్సినేషన్ , మాత్రలు , చికిత్సలు అందించాలని ఆదేశించారు. హై రిస్క్ కేసులను సకాలంలో గుర్తించి గర్భిణి సమయంలో , కాన్పు సమయంలో ఇబ్బంది కలగకుండా తల్లి బిడ్డ క్షేమంగా ఉండేటట్టు వైద్య సిబ్బంది ప్రత్యేక చర్యలు తీసు కోవాలని ఈ సందర్భంగా కోరారు. అవసరమైతే కాన్పు కోసం రిఫరల్ ఆసుపత్రికి పంపాలని సూచించారు. యూపీహెచ్ సి లో గల సిబ్బంది మెడికల్ ఆఫీసర్లు , సూపర్వైజర్లు , ఏఎన్ఎం , ఆశా వర్కర్లు గర్భవతుల ఆరోగ్య స్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకొని తగు సూచనలు , సలహాలు , చికిత్స అందించాలని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకం కలిగేలా గర్భిణీ స్త్రీలపై ప్రేమ , ఆప్యాయతతో మాట్లాడాలన్నారు. సాధ్య మైనంతవరకు నార్మల్ డెలివరీ అయ్యేలా చూడాలన్నారు. హై రిస్క్ కేసులను సకాలంలో గుర్తించి సరైన సమయంలో చికిత్స అందించి తల్లి బిడ్డ క్షేమంగా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలి. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు , జిల్లా వైద్యాధికారి డాక్టర్ మనోహర్ , జిల్లా ఉప వైద్యాధికారి చౌటుప్పల్ డివిజన్ , పోగ్రామ్ ఆఫీసర్ ఎంహెచ్ఎన్ డాక్టర్ యశోద , డిప్యూటీ డాక్టర్ శిల్పిని , భువనగిరి డివిజన్ డాక్టర్ ఇంద్రాణి స్త్రీ వైద్య నిపుణురాలు , డాక్టర్ కవిత పీడియాట్రిషన్ , డాక్టర్ ప్రభాకర్ ఐఎంఏ ప్రెసిడెంట్ , డిసిహెచ్ఎస్ డాక్టర్ చిన్నా నాయక్ , మండల వైద్యాధి కారులు , హెల్త్ సూపర్వైజర్లు , ఏఎన్ఎంలు , ఆశా వర్కర్లు హాజరైయ్యారు.




## మాజీ కౌన్సిలర్ చొరవతో కుళాయి నుండి నీటి సరఫరా



**జహీరాబాద్, అక్టోబర్ 22 (మన వార్త):** మాజీ కౌన్సిలర్ రాములు నేత చొరవతో నిర్లక్ష్యానికి గురైన నీటి కుళాయి నుండి నీటి సరఫరా జరుగుతుంది. జహీరాబాద్ నియోజకవర్గ కేంద్రం ప్రభుత్వ బాలుర పాఠశాల దారిలో ఉన్న నీటి కుళాయికి ఉన్న పైపులు మరమత్తులు చేయక పోవడంతో గత కొంత కాలం నుండి నీటి సరఫరా నిలిచిపోయింది. నీటి కుళాయి వాడుకలో లేక పోవడంతో కొందరు వ్యాపారస్తులు తమ వ్యాపార ప్రచార పోస్టర్లను కుళాయికి కట్టారు. గమనించిన మాజీ కౌన్సిలర్ జాగో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రాములు నేత కుళాయి స్థితిని స్థానిక పురపాలక సంఘం కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన కమిషనర్ నీటి కుళాయికి ఉన్న ప్రైవేటు ప్రచార పోస్టర్లను తొలగింప జేసి, అవసరమైన మరమత్తులు చేయించి, నీటి సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా రాములు నేత మాట్లాడుతూ పట్టణంలో ఇంకా 100 బోర్లు మరమ్మత్తులకు నోచుకోవడం లేదని, మున్సిపల్ కార్యాలయంలో కాగితాలపై మరమత్తులు చేస్తున్నట్లు బిల్లులు చేస్తున్నారని ఆరోపించారు. అధికారులు ప్రత్యేక చొరవ తీసుకుని బోర్లను, నీటి కుళాయిలను మరమత్తులు చేయించి ప్రజలకు అందుబాటులోకి తేవాలని కోరారు.

## దళారులకు ధాన్యం విక్రయించవద్దు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలి



**కోనరావుపేట అక్టోబర్ 22 (మన వార్త ప్రతినిధి)** సకాలంలో ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశించారు. కోనరావుపేట మండలం కనగర్తి గ్రామం, చందుర్తి మండలం సనుగులలో ఫ్యాక్స్ ఆధ్వర్యంలో వట్టిమల్ల గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయగా, బుధవారం ప్రభుత్వ విప్ ముఖ్య అతిథిగా హాజరై అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. ఈ ఖరీఫ్ సీజన్ లో సుమారు 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే అవకాశం ఉందని తెలిపారు. దాదాపు జిల్లా వ్యాప్తంగా 240 వరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాలుకు రూ. 2389, సాధారణ రకానికి రూ. 2369 మద్దతు ధర కల్పిస్తున్నామని తెలిపారు. సన్న రకం ధాన్యానికి క్వింటాలుకు రూ. 500 అదనంగా బోనస్ అందిస్తామని ప్రకటించారు. రైతులు అధికారుల సూచన మేరకు ధాన్యం తరలించాలని, తేమ 17 శాతం ఉండేలా చూసుకోవాలని సూచించారు. కనగర్తి గ్రామంలో రైతుల సంఖ్య ఎక్కువని, వారికి ఇబ్బందులు కలుగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తున్నదని విప్ తెలిపారు. రైతులకు ఎల్లప్పుడూ ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేశారు.రూ. పార్టీలకు అతీతంగా అన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులు చేస్తున్నామని, రహదారులు నిర్మిస్తున్నామని తెలిపారు. రాజన్న ఆలయ అభివృద్ధి, విస్తరణకు అందరి సలహాలు, సూచనల మేరకు ముందుకు వెళ్తున్నామని వివరించారు. రాజన్నకు విశేష పూజలు, భక్తులకు మెరుగైన వసతులు కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. మూలవాగు, పెంటివాగుపై బ్రిడ్జిలు నిర్మిస్తామని విప్ తెలిపారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్లు కచ్చకాయల ఎల్లయ్య, చెలకల తిరుపతి, వైస్ చైర్మన్లు తాళ్లపల్లి ప్రభాకర్, బొజ్జ మల్లేశం, కోనరావుపేట ఫ్యాక్స్ ఛైర్మెన్ బండ నర్సయ్య, డీఆర్డీఓ శేషాద్రి, జిల్లా సహకార అధికారి రామకృష్ణ, జిల్లా పౌర సరఫరాల అధికారి చంద్రప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణ్



**వెంకటాపూర్ రామప్ప అక్టోబర్ 22 మన వార్త ప్రతినిధి** ములుగు మండలంలోని జంగాలపల్లి, ఇంచర్ల గ్రామంలో మరియు వెంకటాపూర్ మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ రేగ కళ్యాణి గారు విచ్చేసి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించింది. ఈ సందర్భముగా రేగ కళ్యాణి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతన్నలు సద్వినియోగపరుచుకోవాలని, దళారులకు ధాన్యాన్ని విక్రయించకుండా ప్రభుత్వానికి ధాన్యాన్ని విక్రయించాలని, ప్రభుత్వం యొక్క సేవలను రైతన్నలు వినియోగించుకోవాలని కోరారు. అలాగే ఈ ఖరీఫ్ సీజనుకు గాను రైతుల ఖాతాల్లో ధాన్యం కొనుగోళ్ల డబ్బులు సకాలంలో జమ చేసే విధంగా ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టింది అని, కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతన్నల పార్టీ అని, రైతన్న సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని అన్నారు. అలాగే ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులను ఇబ్బందులకు గురి చేయవద్దని, అలా ఎవరైనా ఇబ్బందులకు గురి చేస్తే అధికారుల దృష్టికి లేదా నా దృష్టికి తీసుకురావాలని కోరారు. అధికారులు కూడా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రతి రోజు తనిఖీ చేసి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఉండే చిన్న, చిన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. అలాగే రబీ సీజన్ యందు గల సన్న ధాన్యానికి 500 రూపాయల బోనస్ కూడా రైతన్న ఖాతాల్లో జమ చేస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. కావున రైతులెవరూ దళారుల చేతిలో మోసపోవద్దు అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 22 నెలల కాలంలో రైతన్నకు ఏకలకంలో 2 లక్షల పంట రుణమాఫీ చేసింది అని, గత ఖరీఫ్ సీజన్ యందు సన్న ధాన్యానికి 500 రూపాయల బోనస్ అందించింది అని, ఈ సంవత్సరంలో రైతు భరోసా ద్వారా ఎకరానికి రబీ సీజనుకు గాను 6000 రూపాయల పెట్టుబడి సాయం అందించిందని, భూమి లేని రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా ఏడాదికి 12000/- రూపాయలు అందిస్తుంది అని, రైతులను, రైతు కూలీలను ఆదుకునే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, ములుగు గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, ములుగు జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి ముసినపెల్లి కుమార్ గౌడ్, సహకార సంఘ అధ్యక్షులు కుమార్ తో పాటుగా కాంగ్రెస్ పార్ట్ ములుగు జిల్లా, మండల, గ్రామ నాయకులు అందరూ పాల్గొన్నారు.

# అన్నదాత ను ఆదుకోవమ్మ సుఖీభవ...

**-వరి రైతులు తీవ్ర ఆవేదన...**
**-పంట చేతికి వస్తుందో రాదు అని అనుమానాలు...**
**-విత్తన లోపమే అంటున్న పరిశోధన శాస్త్రవేత్తలు...**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 22 (మనవార్త ప్రతినిధి)** భద్రాద్రి కొత్తగూడెం సుజాతనగర్ మండలం లో గల రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చెందుతున్నారు.సుజాతనగర్ మండలంలో గతంలో 1000 ఎకరాలకు పైగా సాగుచేసిన అన్నదాత వరి వంగడం 12 62 ను రైతులు గతంలో సాగు చేయగా ఆ వరి వంగడం పూర్తిగా విఫలమై రైతుకు పంటకు చేతికి రావలసిన కాలంలో రాకుండా రైతులకు తీవ్ర నష్టం ఏర్పడింది. రైతు మొక్కవోని దీక్షతో పంటను పండించాలని దృఢ సంకల్పంతోమరల నాగర్జున 12 62 కొత్తరకం వంగడం రైతుకు సరైన లాభాలను ఇస్తుందని భావించిన రైతు మరల మోసపోయాడు. సుజాతనగర్ లో సుమారుగా 10 మంది రైతులు కలిసి 70,ఎకరాలలో నాగార్జున 12 62 వరి సాగు చేయగా ఈ వరి రకం పూర్తిగా రైతుకు నష్టం చేసిందని రైతులు గగోలు పెడుతున్నారు. నాగార్జున 12 62 వరి రకాన్ని ఇటీవల కాలంలో విత్తన ఉత్పత్తి పరిశోధన శాస్త్రవేత్తలు పరిశోధన చేయగా ఈ వరి రకం సరైన దిగుబడి ఇవ్వదని వారు గుర్తించారు. ఈ పరిశోధనలో భాగమే రైతులకు వారు సరైన వరి వంగడాన్ని మీరు నాటిన యెడల మంచి ఉత్పత్తి దిగుబడిని పొందచ్చని రైతులకు తగు సూచనలు చేశారని వారు గుర్తు చేశారు. ఎంతకాలం ఈ నకిలీ విత్తనాలతోటి రైతులు అవస్తులు పడేది ఇకనైనా అధికారులు రైతులకు న్యాయం జరిగే విధంగా సరైన కొత్త రకం వరి వంగడాలను మార్కెట్లో విడుదల చేయాలని వారికి సరైన గిట్టుబాటు రాని యెడల ఆ నైతిక బాధ్యత పూర్తిగా విత్తన ఉత్పత్తి చేస్తున్న యజమానులే భరించాలని వారు కోరుకుంటున్నారు. సరైన కాలంలో పంట దిగుబడి రావాల్సిన సమయంలో రాక వరి విత్తనాలు తాలు ఎర్ర మొలకలతో మొలుస్తున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి రైతులను ఆదుకొని జరిగిన నష్టాన్ని పూర్తి అంచనా వేసి సరైన పద్ధతులు రైతుకు న్యాయం చేయాలని రైతులు అంటున్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంగం సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకులు నల్లగోపు పుల్లయ్య మాట్లాడుతూ, రైతే ఈ దేశానికి వెన్నెముక రైతే రాజు అనే నినాదం గతంలో ఈ దేశంలో ఉండేదని ఇప్పుడు ఆ పరిస్థితిఉ ద్యమాలు రాస్తారోకోలు చేస్తామని ఆయన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు లేదని రైతు పూర్తిస్థాయిలో అన్ని రంగాలలో రైతే నష్టపోతుందని వారి ఆవేదన వ్యక్తం చేశారు రాబోవు రోజుల్లో ఇటువంటివి పెద్ద ఎత్తున ఉద్యమాలు రాస్తారోకోలు చేస్తామని ఆయన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

## చర్ల ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు



**చర్ల, అక్టోబర్ 22. ( మన వార్త ప్రతినిధి)** చర్ల మండలంలోని ప్రభుత్వ ఆసుపత్రి (పీహెచ్సీ)లో నూతనంగా ఆపరేషన్ సేవలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావు ఆసుపత్రిని సందర్శించి, వైద్యులు, రోగులతో మాట్లాడి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, "ఒక వైద్యుడిగా ప్రజలకు మరింత దగ్గరగా సేవ అందించాలనే ఉద్దేశంతోనే రాజకీయాల్లోకి అడుగుపెట్టాను. గతంలో చర్ల మండల గిరిజనులు, గిరిజనేతరులు చిన్న ఆపరేషన్ల కోసం భద్రాచలం వరకు వెళ్లాల్సి వచ్చేది. దీనిని నివారించేందుకు రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో చర్ల ప్రభుత్వ అసువత్రికి నిధులు సమకూర్చి, పరికరాలు, వైద్య సిబ్బంది నియామకంతో ఆపరేషన్ వసతులు కల్పించాం" అని తెలిపారు. ఈ సందర్భంగా స్వయంగా ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావు ఆపరేషన్‌లో పాల్గొన్నారు. అనంతరం చర్ల ఆరోగ్య కేంద్రంలో డెంటల్ వైద్య సేవలను ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. డెంటల్ సమస్యలతో బాధపడుతున్న ప్రజలు ఈ సేవలను విస్తృతంగా వినియోగించుకోవాలని సూచించారు. మారుమూల ప్రాంత ప్రజల కష్టాలను గుర్తించి పరిష్కరిస్తున్న ఎమ్మెల్యేకు మండల ప్రజలు, ప్రముఖులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వైద్యులను ఎమ్మెల్యే శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, యువ నాయకులు, ఆరోగ్య శాఖ అధికారులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి దీక్షలతో రైటర్ బస్తీ కళకళ

**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 22 (మనవార్త ప్రతినిధి):** కార్తీకమాసం ఆరంభంతోనే అయ్యప్ప స్వామి భక్తి జ్వాలలు భద్రాద్రి కొత్తగూడెం పట్టణంలో మళ్లీ దివ్యంగా జ్వలించాయి. అయ్యప్ప స్వామికి ప్రీతిపాత్రమైన



బుధవారం రోజున ప్రారంభమైన మండల దీక్షలతో పట్టణంలోని రైటర్ బస్తీ ప్రాంతం పండుగ వాతావరణాన్ని తలపించింది. 18 మెట్లతో వెలసిన శ్రీ ధర్మశాస్తా ఆలయం (అపర శబరిమలగా పేరుగాంచిన రైటర్ బస్తీ ఆలయం) అయ్యప్ప స్వామి దీక్షాపరులతో కిటకిటలాడింది. హేమచంద్రపురం, మాచినపేట, పి.నరసాపురం, టేకుల బంజారా, తుంగారం, రేపల్లెవాడ, గానుగపాడు, పోకలగూడెం, బాలు, మద్దుకూరు వంటి తండాలు, గ్రామాల నుండి సుమారు 300 మంది భక్తులు గురుస్వాముల ఆధ్వర్యంలో బృందాలుగా తరలివచ్చి మండల దీక్షలు స్వీకరించారు. ఈ సందర్భంగా భక్తి, శ్రద్ధలతో నిండిన వాతావరణం నెలకొంది. గురుస్వామి కృష్ణమూర్తి మాట్లాడుతూ "మండల దీక్ష భక్తి, నియమం, నిబద్ధతల పాఠశాల వంటిది. దీక్షను సద్వినియోగం చేసుకొని అయ్యప్ప స్వామి కృపకు పాత్రులై అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలు పొంది సమాజానికి మార్గదర్శకులుగా ఎదగాలి" అని భక్తులను ఆహ్వానించారు.

# టీబి రహిత సమాజం కోసం పాటుపడదాం

**–డాక్టర్ వరికూటి సుబ్బారావు...**

**మధిర,అక్టోబర్ 22(మన వార్త):**టీబి రహిత సమాజం కోసం పారా మెడికల్ సిబ్బంది కృషి చేయాలని



జిల్లా క్షయ నిర్వహణ ప్రోగ్రాం అధికారి డాక్టర్ వరికూటి సుబ్బారావు అన్నారు. మధిర మండలంలోని దెందుకూరు పిహెచ్సి ని బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు వివరాలు రికార్డ్స్ ను పరిశీలించి పలు సూచనలు చేశారు. అలాగే టీబి కేసుల నమోదు,తెమడ సేకరణ శాంపిల్స్,టిబి ముక్త్ భారత్ పని టార్గెట్లను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,పారామెడికల్ సిబ్బంది టీబి రహిత సమాజం కోసం చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. అలాగే ఏవరికైనా క్షయ లక్షణాలు ఉన్నట్లయితే స్థానిక ఆశ కార్యకర్తలను,అరోగ్య సిబ్బందిని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అనంతరం టీబి వ్యాధి చిత్రపటాలను పారా మెడికల్ సిబ్బందితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్సి వైద్యులు డాక్టర్ పృథ్వీరాజ్ నాయక్, డాక్టర్ చెరుకూరి దివ్య శృతి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వి. వెంకటేశ్వర్లు,టీవీ యూనిట్ మధిర సూపర్వైజర్ సందీప్,టీబి నోడల్ పర్సన్ లంకా కొండయ్య, ల్యాబ్ టెక్నీషియన్ శ్రీనివాసరావు, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# కొమరం భీమ్ 124వ జయంతి వేడుకలు...

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 22 (మన వార్త ప్రతినిధి)**జీనుగుమల్లి మండల కేంద్రంలో ఆదివాసి



సంఘంల ఆధ్వర్యంలో నిర్వహించిన కొమరం భీమ్ 124వ జయంతి వేడుకలో పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తో కలిసి పాల్గొని కొమరం భీమ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించినబూర్గంపహాడ్,అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లుఈసందర్భంగావారుమాట్లాడుతూ భూమి బుక్తి ఆదివాసీల విముక్తి కోసం ఆదివాసీ గుడిసెల్లో పుట్టిన పోరు బిడ్డ నిజాం రాజుల నిరంకుశ దాడులను వ్యతిరేకించి జల్ జంగల్ జమీన్ నినాదంతో గిరిజనుల హక్కులకై పోరాటం చేసి ఎందరో వీరులకు స్ఫూర్తినిచ్చిన ఆదివాసుల మన్యం పులి విప్లవ నిప్పు కెరటం కొమురం భీమ్ అని అన్నారు. పద్దం వెంకట కృష్ణ చిర్రీ వెంకటేశ్వరావు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# శుభ కార్తీకమాసంలో చేసే అన్నదానం వెయ్యి రేట్ల పుణ్యఫలం...

**–ఉమాశంకర్ రెడ్డి గురు స్వామి...**

**చేవెళ్ల: అక్టోబర్ 22. (మన వార్త ప్రతినిధి)** అత్యంత పరమపవిత్రమైన శుభ కార్తీక మాసం శివకేశవులకు ఇష్టమైన మాసంగా శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి వారి దీక్షలతో ఊరువాడ ఓం శ్రీ స్వామియే శరణమయ్యప్ప అనే శరణు ఘోషలతో మారుమోగుతుంది. అంతటి పరమ పవిత్రమైన కార్తీకమాసం మొదటి రోజున మన గురు



స్వామి మహా పాదయాత్ర బృందం బీచ్పల్లి శ్రీశ్రీ ఆంజనేయ స్వామి వారి సన్నిధిలో మధ్యాహ్నం భిక్ష కార్యక్రమం కోసం ఆగడం జరిగింది. శుభ కార్తీకమాసంలో మొదటి రోజున పాపాలను హరించే కృష్ణమ్మ తల్లి నదిలో పుణ్య స్నానాలు ఆచరించి శ్రీ శ్రీ వీరాంజనేయ స్వామి వారిని దర్శించుకోవడం జరిగింది. ఈ పుణ్యప్రదమైన స్వాములకు భిక్షా కార్యక్రమాన్ని చేవెళ్ల మండలం అల్లవాడ గ్రామానికి చెందిన రోజున జనార్దన్ రెడ్డి వారి ధర్మపత్ని జగదాంబ, హరీశ్వర్ రెడ్డి వారి ధర్మపత్ని భార్గవి, చిరంజీవి ఐయుక్త రెడ్డి చిరంజీవి అయాన్ష్ రెడ్డి స్వాములకు బిక్షా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమా శంకర్ రెడ్డి గురుస్వామి మాట్లాడుతూ పుణ్యప్రదమైన కార్తీక మాసంలో చేసే అన్నదానం 1000 రెట్ల పుణ్య పలితాన్ని ఇస్తుందని కార్తీకమాసం అంటేనే శివకేశవమాసంగా శివ కేశవులుని ఇద్దరినీ ఏకకాలంలో పూజించే శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి వారి మండల దీక్షలతో మొదలైతుందని మరి అటువంటి శుభప్రదమైన రోజున స్వాములకు భిక్ష కార్యక్రమాన్ని ఏర్పాటుచేసిన హరీశ్వర్ రెడ్డి స్వామి కుటుంబ సభ్యులందరికీ శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి వారు వారిని సదా కాపాడాలని ఈరోజు నుండి ప్రారంభమవుతున్న మండల దీక్షలతో మాలాధారనా చేస్తున్న స్వాములందరి పైన శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి వారి చల్లని దీవెనలు ఉండాలని దీక్ష తీసుకున్న ప్రతి స్వామి నియమనిష్టలతో దీక్షాకాలంలో సదా స్వామివారిని ధరిస్తూ గురు స్వామి వారు నిర్దేశించిన నియమాలతో ముందుకు నడుస్తూ స్వామి వారి దివ్య దర్శనం చేసుకొని తమ తమ జన్మలు ధన్యం చేసుకోవాలని ఉమాశంకర్ రెడ్డి గురుస్వామి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు గోపాల్ రెడ్డి గురుస్వామి, ముత్యం రెడ్డి గురుస్వామి, వేమారెడ్డి స్వామి, శంకర్ పల్లి రఘురాం రెడ్డి స్వామి, మున్నాస్వామి, మన్సాన్ పల్లి సిద్దు స్వామి, హైతబాద్ మల్లేష్ స్వామి, రామంతపూర్ శ్రీకాంత్ రెడ్డి స్వామి, ప్రొద్దుటూరు లక్ష్మారెడ్డి స్వామి, కార్యక్రమం లో ఎన్కేపల్లి అంజిరెడ్డి స్వామి వివిధ గ్రామాల గురు స్వాములు, స్వాములు పాల్గొన్నారు.

# చలో ఇందిరాపార్క్ 42 శాతం.. బిసి రిజర్వేషన్ కల్పించాలి



**–24న మహాధర్నాను విజవంతం చేద్దాం...**

**–ధర్మ సమాజ్ పార్టీ కోనరావుపేట మండల అధ్యక్షుడు అమర్ మహారాజ్...**

**వేములవాడ అక్టోబర్ 22 ( మన వార్త ప్రతినిధి )** ధర్మసమాజ్ పార్టీ కొనరావుపేట మండల అధ్యక్షుడు అమర్ మహరాజ్ మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో 24 న ఇందిరా పార్క్ దగ్గర హైదరాబాదులో జరగబోయే మహా ధర్నాకు సారాధ్యం వహిస్తున్న ఉమ్మడి ఏపీ హైకోర్టు చీఫ్ జస్టిస్ ఈశ్వరయ్య, రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవిలు, బీసీ ఎస్సీ ఎస్టీ రైట్స్ అండ్ రాజ్యాధికార సాధన జేఏసీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ విశారదన్ మహరాజ్ నేతృత్వంలో చేయబోయే మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని పిలుపునిచ్చారు. దేశ జనాభాలో 133 కులాలు 60 శాతం ఉన్న బీసీలు కేవలం 27 శాతం రిజర్వేషన్ ని మాత్రమే అనుభవిస్తున్నారు తద్వారా బిసిలుఆర్థికంగా, రాజకీయంగా, విద్య, ఉద్యోగ, వ్యాపార రంగాలలో అగ్రకుల పార్టీల చేతిలో 70 సంవత్సరాలు దగాపడ్డదని, బిసిలకు న్యాయబద్ధంగా రావాల్సిన 42 శాతం రిజర్వేషన్ ని రాజ్యాంగబద్ధంగా 9వ షెడ్యూల్లో చేర్చితేనే బీసీలకు సంపూర్ణ విముక్తి జరుగుతుందని. ఛలో ఇందిరాపార్క్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కోనరావుపేట మండల బీసీలు, బహుజన సంఘాల వారందరూ మహాధర్నా కార్యక్రమానికి తరలిరావాలని కోరారు.

# రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుంది

**–ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్...**

**–అనుపురంలో ధాన్యం కొనుగోలు ప్రారంభం...**

**వేములవాడ అక్టోబర్ 22 ( మన వార్త ప్రతినిధి)** రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుంది అని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు..



వేములవాడ అర్బన్ మండలం అనుపురం గ్రామంలో ఫ్యాక్స్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. రైతులు పండించిన పంటలకు మద్దతు ధర ఇస్తూ కొనుగోలు చేస్తున్నామని వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వంలో రైతులకు నాణ్యమైన విద్యుత్, ఎరువులు,మేలైన వంగడాలను ప్రభుత్వం తరుపున అందిస్తున్నామని తెలిపారు. రైతులకు ఏక కాలంలో రైతు ప్రయోజనాలు కోసం 20 వేల కోట్ల మేర రుణమాఫీ చేయడం జరిగిందని వెల్లడించారు. కొనుగోలు చేసిన ధాన్యం పంపిణీ చేయడం కోసం అదనంగా నూతన లారీ ఏజెన్సీలకు ఇవ్వడం జరిగిందని తెలిపారు. సన్న వడ్లు పండించే రైతులను ప్రోత్సహించాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి క్వింటాల్ కు అదనంగా రూ. 500 ఇస్తున్నదని తెలిపారు. గతంలో వడగల వాన వల్ల నష్టపోయిన రైతులకు ఆదుకున్నామని పేర్కొన్నారు. పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నారని వివరించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వాహకులు చూడాలని, సరిపడా టార్పలిన్ కవర్లు, గన్ని సంచులు,ఇతర సామాగ్రి అందుబాటులో ఉంచాలని విప్ ఆదేశించారు. రైతులు పండించిన పంట చివరి గింజా వరకు కొంటామని పేర్కొన్నారు..

# రైస్ మిల్లర్స్ యాజమాన్యంతో అదనపు కలెక్టర్ సమీక్ష...

**–రైస్ మిల్లర్లు అగ్రిమెంట్లు బ్యాంక్ గ్యారెంటీలు ఖచ్చితంగా సమర్పించాలి...**

**–మిల్లర్లకు సూచించిన అదనపు కలెక్టర్ వీరారెడ్డి...**

**యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్ / 22 / మన వార్త జిల్లా ప్రతినిధి** తేదీ 22-10-2025 బుధవారం రోజు కస్టమ్



మిల్లింగ్ బియ్యం డెలివరీ , బ్యాంక్ గ్యారెంటీ , అగ్రిమెంట్ల విషయమై , యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టరు వీరారెడ్డి సమావేశ మందిరం యందు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమిషనరు "పౌరసరఫరాలు" ఆదేశముల ప్రకారం జిల్లాలోని అందరు రైస్ మిల్లర్లు అగ్రిమెంట్లు , బ్యాంక్ గ్యారెంటీలు ఖచ్చితంగా సమర్పించవలసినదిగా ఆదేశించారు. తదుపరి ఖరీఫ్ 2024-25 యొక్క కస్టమ్ మిల్లింగ్ బియ్యం డెలివరీ 91 శాతం పూర్తి అయినందున , మిగిలిన (సీఎంఆర్) ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయవలసినదిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి , జిల్లా మేనేజరు , పౌరసరఫరాల సంస్థ , సహాయ పౌరసరఫరాల సంస్థ , పౌరసరఫరాల సిబ్బంది , మిల్లర్లు పాల్గొన్నారు.

# పట్టణ పోలీస్ స్టేషన్ లో ఓపెన్ హౌస్



**జహీరాబాద్, అక్టోబర్ 22 (మన వార్త):** పోలీస్ అమర వీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా జహీరాబాద్ పట్టణ పోలీస్ స్టేషన్ లో ఓపన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఆదేశానుసారం, జహీరాబాద్ డిఎస్పీ సైదా నాయక్ ఆధ్వర్యంలో, పట్టణ సీఐ శివలింగం సూచనల మేరకు పట్టణ ఎస్ఐ కె వినయ్ కుమార్ సిబ్బందితో కలిసి స్థానిక పోలీస్ స్టేషన్ లో దాదాపు 200 మంది పాఠశాల విద్యార్థినీ విద్యార్థులచే ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో బాగంగా పోలీస్ స్టేషన్ విధి నిర్వహణల గురించి, పియస్ రికార్డ్స్, కమాండ్ కంట్రోల్, అర్మ్స్, అమ్నేషన్ తదితర విషయాలపై విద్యార్థులకు అవగాహనా కల్పించారు. అనంతరం విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు.

# దళారులకు విక్రయించి మోసపోవద్దు మెదక్ ఆర్డీవో రమాదేవి...



**చిన్న శంకరంపేట అక్టోబర్ 22( మన వార్త ప్రతినిధి)** ఆరుగాలం కష్టించి పండించిన ధాన్యాన్ని మధ్య దళారులకు విక్రయించి మోసపోవద్దని మెదక్ ఆర్డిఓ రమాదేవి రైతులకు సూచించారు బుధవారం మండల పరిధిలోని గవ్వల పల్లి చౌరస్తాలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు ఈ సందర్భంగా ఆమె తేమశాతాన్ని పరిశీలించారు ఈ సందర్భంగా ఆర్డీవో రమాదేవి మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు కొనుగోలు కేంద్రాల్లో టార్పిళ్లను రైతులకు అందుబాటులో ఉంచాలని సూచించారు ఆమె వెంట తాసిల్దార్ మాలతి మండల వ్యవసాయ అధికారి లక్ష్మీ ప్రవీణ్ ఉన్నారు అనంతరం ఆమె తాసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు ఈ సందర్భంగా రెవెన్యూ సిబ్బందితో సమావేశమై భూభారతిలో వచ్చిన దరఖాస్తులను తర్వగతన పరిశీలించేందుకు చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ కు సూచించారు.

# సాలరీలు రాక ఇబ్బందులు...

**-సమీక్షా సమావేశాన్ని బహిష్కరించిన ఫీల్డ్ అసిస్టెంట్లు....**

**-సమస్య పరిష్కరించాలని ఎంపీడీవోకు వినతి పత్రం...**

**ఇల్లంతకుంట,అక్టోబర్ 22 (మన వార్త ప్రతినిధి)**ఇల్లంతకుంట మండలంలోని ఉపాధి హామీ పథకంలో పని చేసే ఫీల్డ్ అసిస్టెంట్లు మూడు నెలలుగా జీతాలు అందక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని.పండగ పూట సాలరీలు రాక పస్తుల్లా రోజులు గడుపుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు.జీతాలు రాక కుటుంబాలను పోషించలేక అప్పులు చేసి భార్య పిల్లలను బ్రతికించుకునే పరిస్థితి ఏర్పడిందని తెలిపారు.ప్రభుత్వం వెంటనే స్పందించి శాలరీలు విడుదల చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.ఇల్లంతకుంట మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో తమ సమస్యపై తక్షణ చర్యలు తీసుకోవాలని బుధవారం స్థానిక ఎంపీడీవో శశికళకు వినతిపత్రం అందజేశారు.సమస్య పరిష్కారం వరకు సమీక్షా సమావేశాన్ని బహిష్కరించాలని నిర్ణయించుకున్నట్లు ఫీల్డ్ అసిస్టెంట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చంద్రశేఖర్,ధమని లక్ష్మణ్,మంద రాజు,వేణు,విజయలక్ష్మి,రమ,జయశ్రీ,రజిత,మోహన్,అరుణ్,తిరుపతి,కనకయ్య,శ్రీనివాస్‌తో పాటు మండలంలోని అన్ని గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



# బేతిగల్ నుండి బస్ సౌకర్యం...

**-బేతిగల్ టు కరీంనగర్ నూతన బస్ సర్వీసును ప్రారంభించిన ప్రణవ్...**

**వీణవంక,అక్టోబర్22( మన వార్త ప్రతినిధి):**నూతన బస్సు సౌకర్యం వల్ల గ్రామీణ ప్రాంత ప్రజలకు,ముఖ్యంగా బడికి,కాలేజీలకు వెళ్లే విద్యార్థులకు ఎంతో ఉపశమనం కలుగుతుందని కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.బుధవారం హుజురాబాద్ డిపో పరిధిలో జమ్మికుంట నుండి వయా బేతిగల్,కేశవపట్నం మీదుగా కరీంనగర్ వరకు నూతన బస్ సర్వీసును గ్రామస్థులతో కలిసి ఆయన ప్రారంభించారు.30 ఏళ్లుగా ఎదురుచూస్తున్న బస్ సర్వీసు ప్రణవ్ ప్రారంభించడానికి రావడంతో గ్రామస్థులు బాణాసంచా కాల్చి ఘనస్వాగతం పలికారు.అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ బస్ కోసం బేతిగల్ గ్రామ ప్రజలు ఏళ్లుగా ఎదురుచూస్తున్న కళ ఈ రోజు నిజమయ్యిందని,ప్రతీ రోజు రెండుసార్లు సర్వీసు నడుస్తుందని దీన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అనంతరం స్వయంగా బస్ టికెట్ తీసుకొని కొంతదూరం ప్రయాణించారు.జమ్మికుంట నుండి కరీంనగర్ వయా బెతిగల్ మీదుగా వెళ్ళే ఈ కొత్త బస్సు వారి ప్రయాణ సమయాన్ని తగ్గించి,భద్రతను పెంచుతుందని,మహిళలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందనీ,మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్ సౌకర్యం కల్పిస్తున్నామని అన్నారు.ఏళ్లుగా ఈ రూట్ లో బస్ సౌకర్యం కల్పించాలని ఎదురుచూస్తున్న ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వంలో మోక్షం లభించడం ఆనందంగా ఉందని దీనికి సహకరించిన రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామనీ అన్నారు.రానున్న రోజుల్లో ప్రజలకు ఇచ్చిన హామీనీ ఒక్కక్కటి పూర్తి చేస్తామని తెలిపారు.వీణవంక మండల పరిధిలోని బేతీగల్,వల్భాపూర్ గ్రామాల్లో సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్..బేతిగల్ గ్రామంలో 4,వల్భాపూర్ గ్రామంలో 3 చెక్కులను రూ.3,15,000 విలువ చేసే చెక్కులను పంపిణీ చేసిన అనంతరం వెంటనే చెక్కులను బ్యాంకులో డిపాజిట్ చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# అధికారుల చొరవతో పునః ప్రారంభమైన రోడ్డు పనులు...

**నార్సింగి అక్టోబర్ 22 ( మన వార్త ప్రతినిధి )**రైల్వే అధికారులు పట్టాదారు రైతు మధ్య పేచీ తో నిలిచిన రహదారి పనులు ఇంచార్జి తహశీల్దార్ ప్రభుదాస్ చొరవ తో పునఃప్రారంభం అయ్యాయి. మండల పరిధి లోని శంఖాపూర్ నుంచి ఖాజాపూర్ వెళ్లే దారిలో రైల్వే గేట్ వద్ద వాహనాల అండర్ పాస్ కోసం నిర్మాణ జరుగుతుంది. అయితే అండర్ పాస్ రోడ్డు కోసం రైల్వే నిబంధనల ప్రకారం 42 ఫీట్ల రోడ్డు నిర్మించాలి. కానీ, అక్కడ రైల్వే కు 32 ఫీట్ల రోడ్డు స్థలం మాత్రమే ఉంది. రోడ్డును వెడల్పు చేయాలంటే గంగారాం కు చెందిన పట్టా భూమి లో నుంచి వెడల్పు చేయాల్సి ఉండగా అందుకు గంగారాం ఒప్పుకోలేదు. దాంతో అండర్ పాస్ రోడ్డు పనులు నిలిచిపోయాయి. రైల్వే అధికారులు ఈ విషయమై కలెక్టర్, రెవెన్యూ అధికారుల కు ఫిర్యాదు చేసారు. ఫిర్యాదు విషయాన్ని తూప్రాన్ ఆర్డీఓ జయ చంద్రా రెడ్డి స్థానిక ఇంచార్జి తహశీల్దార్ ప్రభుదాస్ తెలిపి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. బుధవారం తహశీల్దార్ ప్రభుదాస్, ఏఈ పీఆర్ అభినవ్, రైల్వే అధికారుల తో పాటు శంఖాపూర్ గ్రామానికి చెందిన సంభందిత పట్టాదారు రైతు గంగారాం తో సంప్రదించి చర్చించారు. రైల్వే నిబంధనల ప్రకారం రోడ్డు 42 ఫీట్లు చేస్తే భవిష్యత్తు లో అందరికీ ఉపయోగకరంగా ఉంటుందని, ప్రజావసరాల దృష్ట్యా పెద్ద మనస్సుతో కావలసిన భూమిని అప్పగించాలని కోరారు. రోడ్డు నిర్మాణానికి కావలసిన భూమిని ఇస్తే ప్రజలలో చిరకాలం నిలిచి పోతారని, పర్యవసానంగా భవిష్యత్తు లో ప్రభుత్వం నుంచి అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. గంగారాం ప్రజావసరాల కోసం తాను రోడ్డుకు కావలసిన భూమిని ఇస్తానని ఒప్పుకున్నారని, నిర్మాణ పనులు త్వరలోనే మొదలవుతాయని ప్రభుదాస్ తెలిపారు. తన విలువైన భూమిని జనం కోసం ఇచ్చిన భూ దాత గంగారాం ను అధికారులు, ప్రజలు ప్రశంసిస్తున్నారు.



# శస్త్ర చికిత్స చేసి పెంపుడు కుక్క ప్రాణాలు కాపాడిన వైద్యుడు పెంటయ్య...

**కోదాడ అక్టోబర్ 22(మన వార్త ప్రతినిధి)**కోదాడ పట్టణంలోని ఉత్తమ్ పద్మావతి కాలనీకి చెందిన విలాసకవి నరసరాజు తన పెంపుడు కుక్క గత నెల రోజుల నుంచి చెవి దగ్గర ఇన్ఫెక్షన్ సోకడంతో తీవ్ర జ్వరంతో బాధపడుతూ ఏమి ఆహారం తినకపోవడంతో తీవ్ర అనారోగ్యం బారిన పడింది. కాగా మంగళవారం కోదాడ పట్టణంలోని పశు వైద్యశాలకు తీసుకురాగా పరీక్షించిన ప్రాంతీయ పశు వైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పి. పెంటయ్య బుధవారం శాస్త్ర చికిత్స చేసి పెంపుడు కుక్క ప్రాణాలు కాపాడారు. తాను ఎంతో ఇష్టంగా పెంచుకున్న పెంపుడు కుక్క ప్రాణాలు కాపాడిన వైద్యుడు పెంటయ్యకు విలాస కవి నరసరాజు కృతజ్ఞతలు తెలిపారు.



# కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి...

**-దళారులను నమ్మి మోసపోవద్దు తహశీల్దార్ మాలతి...**

**చిన్న శంకరంపేట అక్టోబర్ 22 ( మన వార్త ప్రతినిధి)**ప్రభుత్వం ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ మాలతి సూచించారు బుధవారం మండల పరిధిలోని గవ్వలపల్లి చౌరస్తాలో జంగరాయి సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు ఈ సందర్భంగా తాసిల్దార్ మాలతి మాట్లాడుతూ ఆరుగాలంకస్తించి పండించిన ధాన్యాన్ని మధ్య దళారులకు విక్రయించి మోసపోవద్దన్నారు రైతులకు మద్దతు ధర కల్పించేందుకు ప్రభుత్వం దాన్యం కొనుగోలు కేంద్రాలను గ్రామ గ్రామాన ఏర్పాటు చేస్తుందన్నారు సన్న రకం ధాన్యానికి క్వింటాల్కు 500 రూపాయల బోనస్ అందించడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు ఏకే యాదవరావు, కృష్ణ గౌడ్, బాబురావు ఆరే రాజు, సీఈవో బాలకృష్ణ, సొసైటీ డైరెక్టర్లు రైతులు ఉన్నారు



# సకాలభిష్టకై సత్యనారాయణ స్వామి వ్రతం...

**-సకల పుణ్య ప్రాప్తి కొరకు కార్తీక దామోదర హవనం...**

**-108 బంగారు పుష్పాలతో శ్రీనివాసుడికి అష్టదళ పాదపద్మార్చన...**

**-శోభాయమానంగా స్వర్ణగిరీశుడి నిత్య కళ్యాణ మహోత్సవం...**

**యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్ / 22 / మన వార్త జిల్లా ప్రతినిధి** తెలంగాణ ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన యాదాద్రి తిరుమల స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో బుధవారం రోజు సకల పుణ్య ప్రాప్తి కొరకు కార్తీక దామోదర హవనంను నిర్వహించిన అనంతరం సకాలభిష్ట సిద్ధి కొరకై శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలను ఆచరించారు. అనంతరం స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య పాదారవింద ములకు ఒక వంద ఎనిమిది బంగారు అష్టదళ పద్మ పుష్పాలతో శ్రీవారికి అష్టోత్తర శతనామాలతో అష్టదళ పాదపద్మార్చన సేవ చేయడం జరిగింది. ఉదయం 10:30 లకు పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి నిత్య కళ్యాణ మహోత్సవం ఆలయ ప్రధానా అర్చకులు దిట్టకవి శ్రవణ్ స్వామి దివ్యకరములచే అంగరంగ వైభవంగా నిర్వహించారు. నిత్య అన్న ప్రసాద వితరణలో భాగంగా నేడు సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30 లకు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామి వారు దేదీప్యమానంగా వెలుగు తున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం పితృదేవతలకు సద్గతి ప్రాప్తి కొరకు ధ్వజస్తంభం పై ఆకాశదీపం వెలిగించారని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు తెలిపారు.



# రసాయన పరిశ్రమ పరిసరాలను పరిశీలించిన పి సి బి అధికారులు...

**చిన్న శంకరం పేట అక్టోబర్ 22 ( మన వార్త ప్రతినిధి)**చిన్న శంకరంపేట మండల పరిధిలోని చందంపేట గ్రామ శివారులోని ఎమ్మెస్ ఎన్ పరిశ్రమ పరిసరాలను బుధవారం పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు మెదక్ ఆర్డిఓ రమాదేవి తాసిల్దార్ మాలతిలు పరిశీలించారు చందంపేట గ్రామస్తుల ఫిర్యాదు మేరకు ఎంఎస్ఎన్ ఫార్మా పరిశ్రమ పరిసరాలను పరిశీలిస్తున్నామని పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు తెలిపారు.



# 2024 మార్చి తర్వాత రిటైర్ అయిన ఉద్యోగులకు బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలి....

**-బెనిఫిట్స్ సాధన కమిటీ జిల్లా అధ్యక్షుడు పోనుగోటి కోటయ్య...**

**కోదాడ అక్టోబర్ 22(మన వార్త ప్రతినిధి)** రిటైర్ అయిన ఉద్యోగులకు ప్రభుత్వం నిబంధనల ప్రకారం చెల్లించాల్సిన బెనిఫిట్స్ ను అదే నెలలో చెల్లించాలని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రావెళ్ల సీతారామయ్య,రిటైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్ సాధన కమిటీ జిల్లా అధ్యక్షుడు పొనుగోటి కోటయ్యలు డిమాండ్ చేశారు.బుధవారం కోదాడ పట్టణంలో 2024 తర్వాత రిటైర్ అయి బెనిఫిట్స్ మంజూరు కాక ఆందోళనలతో మృతి చెందిన ఉద్యోగుల ఆత్మకు శాంతి చేకూరాలని కొవ్వొత్తులతో నివాళులర్పించి బాలుర ఉన్నత పాఠశాల నుండి రాజీవ్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం రిటైర్ అయిన ఉద్యోగులకు బెనిఫిట్స్ వెంటనే మంజూరు చేయకపోవడం మూలంగా కుమార్తెల వివాహాలకు, అనారోగ్య సమస్యల ఖర్చులకు కుటుంబ అప్పులకు డబ్బులు అందక రాష్ట్రవ్యాప్తంగా అనేకమంది మనోవేదనకు గురి అయి మృతి చెందుతున్నారు అన్నారు. ప్రభుత్వం వెంటనే బడ్జెట్ మంజూరు చేసి రిటైర్ అయిన ఉద్యోగులందరి బెనిఫిట్స్ ను వారి ఖాతాల్లో జమ చేయాలన్నారు లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలను ఉధృతం చేస్తామన్నారు. రిటైర్డ్ ఉద్యోగులకు ఉచితంగా నగదురహిత వైద్య సేవలు అమలు చేయడంతో పాటు ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. బెనిఫిట్స్ అందక ఆందోళన చెంది ప్రాణాల మీదికి తెచ్చుకోవద్దని తమకు అండగా నిలబడతామన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగుల బకాయిల సాధన కమిటీ కోదాడ డివిజన్ బాధ్యులు షేక్ బాలేమియా, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా కార్యదర్శి బొల్లు రాంబాబు, కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనెపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి రఘువర ప్రసాద్, భద్రారెడ్డి, హుస్సేన్, మణిరం, రమేష్ బాబు, బిక్షం, భ్రమరాంబ తదితరులు పాల్గొన్నారు.



# బ్యూటీ పార్లర్ ను సందర్శించిన విద్యార్థులు...

**చిన్న శంకరంపేట అక్టోబర్ 22( మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ పాఠశాల విద్యార్థులు మండల కేంద్రంలోని బ్యూటీ పార్లర్ ను సందర్శించారు విద్యార్థుల క్షేత్రస్థాయి అవగాహన కోసం మండల కేంద్రంలోని బ్యూటీ పార్లర్ లో పలు విషయాలపై అవగాహన పొందారు, ఈ కార్యక్రమంలో తెలంగాణ మోడల్ పాఠశాల బ్యూటీషియన్ టీచర్ అనిత విద్యార్థులు పాల్గొన్నారు.




# ఘనంగా అనిల్ కుమార్ యాదవ్ జన్మదిన వేడుకలు

**శేరిలింగంపల్లి అక్టోబర్ 22 (మన వార్త ప్రతినిధి)**

శేరిలింగంపల్లి నియోజకవర్గం మసీదు బండ మారబోయిన అనిల్ కుమార్ యాదవ్ నివాసంలో వారి జన్మదిన వేడుకలు అభిమానుల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల మధ్య పూలమాలలతో బ్యాండ్ బజాల హోరు తో ఘనంగా నిర్వహించారు. ఆయన జన్మదిన సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని ఆటో యూనియన్ వారికి యూనిఫామ్ లు అందజేసిన అనిల్ కుమార్ యాదవ్ . అనంతరం ఎం. అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. నా జన్మదిన సందర్భంగా విచ్చేసిన శేరిలింగంపల్లి నియోజక వర్గ నాయకులకు, అధికారులకి, అనధికారుల కి, పాత్రికేయ మిత్రులకు, మహిళలకు పార్టీ కార్యకర్తలకు అభిమానులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నారని అన్నారు, ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు వివిధ పార్టీ ల కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## దళితుల భూముల్లో అక్రమ కట్టడాలపై ఉక్కుపాదం మోపాలి నాగరాజ్

**–దళితుల భూములను కబ్జా చేసిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ నమోదు చేయాలి...**
**–దళితుల భూములకు రక్షణ కల్పించాలి: నాగరాజ్ ...**
**–అక్రమణలపై అధికారులు కొరడా విధించాలి..!**




**కమలాపూర్ అక్టోబర్ 22 మన వార్త ప్రతినిధి** దళితుల భూముల్లో అక్రమ కట్టడాలు కడుతున్న వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి దళితుల భూములకు రక్షణ కల్పించాలని బాధితుడు ఓస్కుల నాగరాజ్ కోరారు. బుధవారం హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలో మీడియా సమావేశంలో నాగరాజ్ మాట్లాడుతూ కమలాపూర్ సర్వేనెంబర్ 35 బి లో వారసత్వంగా సంక్రమించిన భూమిని గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు ఆక్రమించుకొని తప్పుడు రిజిస్టర్ పత్రాలు చూపిస్తూ సర్వేనెంబర్ వేరొకటి వేసుకొని తమ సర్వే నెంబర్లు భూమిని ఆక్రమించుకున్నారని ఆవేదన చెందారు. న్యాయం కోసం ప్రశ్నిస్తే తన తల్లిని తనను కులం పేరుతో దూషిస్తూ అవమానాలకు గురి చేస్తున్నారని ఆవేదన చెందారు. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి సుమారు 70 సంవత్సరాలుగా భూమిపై హక్కు కలిగిన మాకు న్యాయం చేయాలన్నారు. ఏలాంటి పర్మిషన్ లేకుండా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని ఎంపీఓ, గ్రామపంచాయతీ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని ఆవేదన చెందారు. అక్రమ నిర్మాణాలు ఆపేయాలని తన తల్లి ప్రశ్నిస్తే చెప్పుతో దాడి చేసి ఓ మహిళ నీచ పదజాలంతో దూషించిందని పోలీసులకు ఫిర్యాదు చేశామని వెంటనే వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. దళిత సామాజిక వర్గానికి చెందిన తమ భూమిని కొన్ని కుటుంబాలు ఆక్రమించుకున్నాయని వారిపై చర్యలు చేపట్టి వారిపై కూడా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆమరణ నిరాహార దీక్ష చేస్తామని ఆవేదన చెందారు.

## రైల్వే స్టేషన్లో గుర్తు తెలియని వ్యక్తి మృతి..



**జమ్మికుంట, అక్టోబర్ 22( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట రైల్వే స్టేషన్ ప్లాటుఫారం పై గుర్తు తెలియని (78) వ్యక్తి మృతి చెందినట్లు, ఎదో అనారోగ్యం వలన క్రింద పడగా మృతి చెంది వుంటాడని, మృతుడు లేత గ్రీన్ రంగు హాఫ్ టీ షర్ట్, తెలుపు ధోతి ధరించి, ప్రక్కన చేతి కర్ర వుందని,మృతుని వద్ద ఎలాంటి గుర్తింపు కార్డులు లేవని రామగుండం రైల్వే పోలీస్ హెడ్ కానిస్టేబుల్ జి. తిరుపతి తెలిపారు. కేసు నమోదు చేసుకుని,మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మార్చరీ లో బద్రపరచినట్లు, ఏమైనా వివరాలు తెలిసినచో ఫోన్ నెంబర్ 9949304574, 8712658604 కి సమాచారం తెలపాలని కోరారు.

## కల్వకుర్తి బిసి జేఏసి ఆధ్వర్యంలోఎంఆర్ఓ కు వినతి పత్రం అందజేత



**కల్వకుర్తి అక్టోబర్ 22 మన వార్త ప్రతినిధి** కల్వకుర్తి పట్టణంలో బిసి జేఏసి ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయంలోని ఎమ్మార్వో కి 42 శాతం రిజర్వేషన్ సాధనకై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ తల్లి విగ్రహం నుండి బీసీ జేఏసీ నేతలు ర్యాలీగా ఎంఆర్ఓ ఆఫీస్ వద్దకు నినాదాలు చేసుకుంటూ వచ్చి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిసి జేఏసీ నేతలు సదానంద గౌడ్, రుక్కుల్ గౌడు,గోపాల్ మాట్లాడుతూ 42శాతం బీసీ రిజర్వేషన్స్ అమల వరకు స్థానిక సంస్థల ఎన్నికలు బహిష్కరించాలని పిలుపునిచ్చారు.బిసి రిజర్వేషన్స్ సాధన కోసం మరో స్వాతంత్ర పోరాటం లా ఉద్యమించాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వము అఖిలపక్ష బృందాన్ని ఢిల్లీకి తీసుకువెళ్లి గౌరవ ప్రధానమంత్రి ,రాష్ట్రపతిని కలిసి బిసి రిజర్వేషన్ల సమస్యకు పరిష్కారం చూపాలన్నారు.ఈ కార్యక్రమంలోకరెంటు రాజన్న మార్చల సురేష్ సుధాకర్ శ్రీనివాస్,రమేశ్ , భానుచందర్,బాబీ దేవ్ భగత్ సింగ్,సురేందర్ గౌడ్ సోమాజీ,రామకృష్ణ, బండారి శీను. ధారమని గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్...

**జమ్మికుంట, అక్టోబర్ 22( మన వార్త ప్రతినిధి):**పట్టణ పోలీస్ స్టేషన్ లో సీఐ రామకృష్ణ ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్బంగా జిల్లా కమిషనర్ ఆదేశాల మేరకు పట్టణ సీఐ రామకృష్ణ బుదవారం స్థానిక కాకతీయ విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు.పోలీస్ వ్యవస్థ ఏ విధంగా పనిచేస్తుంది, పోలీస్ ల విధులు పోలీస్ శాఖ లోని కర్తవ్యాలు, పోలీస్ స్టేషన్లో ఒక ఫిర్యాదును ఏ విధంగా తీసుకోబడుతుంది వాటి గురించి వివరించారు.అలాగే డ్రంక్ అండ్ డ్రైవ్,100 డయల్ పనితీరు మరియు ఎఫ్ఐఆర్ ఏ విధంగా చేస్తారు , ఫిర్యాదు పై విచారణ ఏ విధంగా జరుగుతుంది అనే విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.




## ఆపదలో ఉన్న బాల్య మిత్రుణ్ణిఆదుకున్న 2010–2011 ఎస్.ఎస్. సి బ్యాచ్ బాల్య స్నేహితులు

**కల్వకుర్తి. అక్టోబర్ 22 మన వార్త ప్రతినిధి.**చారకొండ మండలం నెమలికుంట తండకు చెందిన మూడవత్ లోక్య కు ఇటీవలే యాక్సిడెంట్ జరిగింది. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్లోని ఓవేసి హాస్పిటల్లో చికిత్స పొందుతున్నాడు.ఈ విషయం తెలుసుకున్న తనతో పాటు చదువుకున్న 2010–2011 సంవత్సరంలో ఎస్.ఎస్.సి చదువుకున్న బాల్య మిత్రులు హైదరాబాద్ లోని ఓవైసీ హాస్పిటల్ కి వెళ్లి తమ బాల్య మిత్రుడు మూడవ లోక్య కోసం అతని వైద్య ఖర్చులకోసం అండగా నిలిచి తమ వంతు సహాయం గా26000 రూపాయల ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 2010–2011 బ్యాచ్ మిత్రులు జగపతి. రాజు. తులసి రామ్. శ్రీకాంత్. రామ్ శంకర్. రాజు. హీర్య.రాజు. శ్రీకాంత్. సంతోష్. సురేష్.లాక్ పతి. సంతోష్. శిలాల్. రాకేష్. బాలు తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాలలను సందర్శించిన విద్యశాఖ అధికారి ఏ.సిద్ధార్థరెడ్డి



**వాజేడు అక్టోబర్ 22 మనవార్త** వాజేడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాశాఖాధికారి ఏ.సిద్ధార్థరెడ్డి సందర్శించారు.పాఠశాలలో తరగతి గదులను,బోధనా పద్ధతులు,విద్యార్థుల విద్యా పురోగతిని అడిగి తెలుసుకున్నారు.ప్రతి తరగతిలోని విద్యార్థులను సబ్జెక్టు వారీగా కొన్ని ప్రశ్నలను అడిగి విద్యార్థులకు సలహాలు సూచనలు అందజేశారు.తదనంతరం ఎం.పీ.పి.ఎస్ నాగారం, యం.పి.యూ.పి.ఎస్ జగన్నాధపురం,కేజీబీవి వాజేడు పాఠశాలలను సందర్శించి,పిల్లల విద్యా అభ్యసన సామర్థ్యాలను పెంపొందించాలని, ఉపాధ్యాయులు విధిగా టీచర్ డైరీలను, పాఠ్య ప్రణాళికలను రాసి అనుసరించాలని,ప్రైమరీ పాఠశాలల స్థాయిలో అభ్యసన సామాగ్రి అందించాలని,బోధనా అభ్యసన కృత్యాలను అనుసరించి బోధన చేయాలని సూచించారు.పాఠశాలలో మధ్యాహ్న భోజనం పరిశీలించి,పరిశుభ్రమైన వాతావరణములో రుచికరమైన భోజనాన్ని అందించాలని సూచనలు ఇచ్చారు.ఈ సందర్భంగా మండలంలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఉపాధ్యాయులందరూ,విద్యార్థులందరూ సమయసారిణి పాటిస్తూ క్రమం తప్పకుండా ఎఫ్.ఆర్. ఎస్ లో హాజరు నమోదు చేయాలని అన్నారు.అంతే కాకుండా ములుగు జిల్లాలో ఎఫ్.ఆర్.ఎస్ లో వాజేడు మండలం 100 శాతం నమోదు చేసి ముందంజలో ఉందని మండల విద్యాశాఖాధికారిని అభినందించారు.బడికి రాని పిల్లల జాబితా తయారుచేసి,బడి ఈడు పిల్లలందరూ బడిలో నమోదు అయి పైతరగతుల చదువులో కొనసాగేలా చూడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉల్లాస్ సమన్వయకులు పీర్ల కృష్ణబాబు ,మండల విద్యాధికారి టి.వెంకటేశ్వర రావు ,స్కూల్ కాంప్లెక్సు ప్రధానోపాధ్యాయులు ఆనందరావు ,వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన చేవెళ్ల మండల్ కాంగ్రెస్ నాయకులు



**చేవెళ్ల: అక్టోబర్ 22(మన వార్త ప్రతినిధి)** చేవెళ్ల మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు సమతా వెంకటరెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన చేవెళ్ల మాజీ సర్పంచ్ శైలజ ఆగిరెడ్డి, చేవెళ్ల మండల మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జగన్ గౌడ్, మల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు నదిమొల్ల మహేందర్, ప్రవీణ్ కుమార్, పైండ్ల ప్రశాంత్ రెడ్డి, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో తహసీల్దార్ లు ఎంపీడీఓలు రెండు కళ్ళు...



**–ట్రైని ఎంపీడీఓ లతో జిల్లా కలెక్టర్ శిక్షణ సమావేశం...**
**–సమాజంలో ఎంపీడీఓల పాత్ర చాలా కీలకమైంది...**
**–యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్ / 22 / మన వార్త జిల్లా ప్రతినిధి** యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో బుధవారం రోజు ట్రైని ఎంపీడీఓ లతో శిక్షణ సమావేశంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి లతో కలిసి పాల్గొన్న జిల్లా కలెక్టర్ హనుమంత రావు. కలెక్టర్ ఆయన మాట్లడుతూ సమాజంలో ఎంపీడీవోల పాత్ర చాలా కీలక మైనదని, చాలా బాధ్యయుతమైన ఉద్యోగం అని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో కీలక పాత్ర ఎంపీడీఓల మీదనే ఉంటుందని అన్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన సర్వే లు కావొచ్చు , ఇందిరమ్మ ఇండ్ల పథకం బాధ్యత ఎంపీడీఓ లకే ఇచ్చింది. ఎంపీడీఓ లు తక్కువ తహసీల్దార్ లు ఎక్కువ అని ఎమి ఉండదని తెలిపారు. జిల్లాలో కలెక్టర్ రెండు కళ్ళు తహసీల్దార్ లు , ఎంపీడీవోలు అని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు సేవా చేయాలని , పేదవాడికి న్యాయం చేయాలని దృక్పథంతో ఎంపిడిఓలు పని చేయాలన్నారు. ప్రజలతో , ప్రజా ప్రతినిధులతో సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ శోభారాణి , జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పత్రికా కార్యాలయాలపై దాడులు అమానుషం...



**– బాధ్యులైన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలి...**
**– టీడబ్ల్యూజేఎఫ్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపూరావు...**

**కరీంనగర్,అక్టోబర్ 22( మన వార్త ప్రతినిధి):** నమస్తే తెలంగాణ దినపత్రిక వరంగల్ యూనిట్ కార్యాలయంపై దాడి యత్నాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జాతీయ కౌన్సిల్ సభ్యులు (టీడబ్ల్యూజేఎఫ్) కరీంనగర్ జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపూరావు అన్నారు. ఏ రాజకీయ పార్టీ అయినా, ప్రజాప్రతినిధి అయినా ప్రజాస్వామ్యంలో నాలుగోస్థంభంగా ఉన్న మీడియాపై బెదిరింపులకు దిగటం సరికాదన్నారు. సమాజంలో జరుగుతున్న పరిణామాలపై వార్తలు రాసే స్వేచ్ఛ పత్రికలకు ఉంటుందని, పేపర్లలో తమకు వ్యతిరేక వార్తలు వస్తే, వాటికి ఖండనలు ఇవ్వటం, వివరణలు ఇవ్వటం చేయాలి కానీ బెదిరింపులకు పాల్పడటం, భౌతిక దాడులకు దిగటానికి ప్రజాస్వామ్యంలో చోటులేదన్నారు. భావప్రకటనా స్వేచ్ఛ పై దాడి సరికాదని, తక్షణమే పత్రికా కార్యాలయంపై దాడికి దిగిన వారిని అరెస్టు చేసి, దాడికి ఉసిగొల్పిన వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

## బీసీలకు అండగా ఉంటా...




**–రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి...**

**చేవెళ్ల నియోజకవర్గం అక్టోబర్ 22:(మన వార్త ప్రతినిధి )** చేవెళ్ల నియోజకవర్గం లోని షాబాద్ మండల కేంద్రంలో గత పదకొండు రోజులుగా బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధర్నా కార్యక్రమంలో బీసీలకు మద్దతు తెలుపుతూ ధర్నాలో పాల్గొన రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్లప్పుడూ బీసీలకు తనవంతుగా అండగా ఉంటానని ప్రభుత్వం కూడా అన్ని విధాల బీసీలకు న్యాయం చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల మున్నూరు కాపు నాయకులు, బీసీ నాయకులు, బీసీ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కొమరం భీమ్ జయంతి వేడుకలు

**వాజేడు అక్టోబర్ 22 మనవార్త** ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలో ఆదివాసి ఐక్య సంఘాల ఆధ్వర్యంలో కొమరం భీమ్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఆదివాసి ఐక్య సంఘాల నాయకుల ఆధ్వర్యంలో



కొమరం భీమ్ కు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. భారతదేశంలో మూలవాసులైన ఆదివాసులు సహజ సిద్ధంగా జీవనాన్ని సాగిస్తున్నారు అటవీ ప్రాంతంలో ఉండే పండ్లు పలాలు,గడ్డలు,ఆకులు, అలములు ,తింటూ జీవించే జాతులపై నిజాం ప్రభుత్వం ఆంక్షలు విధించింది, ఆంక్షలు విధించడమే కాక భూములు లాక్కోవడం పన్నులు ఎక్కువ మొత్తంలో విధించడం, పండించిన పంటలను దౌర్జన్యంగా లాక్కోవడం వంటి దుర్మార్గమైన చర్యలతో ఆదివాసీల బ్రతుకులు శిథిలమైపోయాయి. అప్పుడు మొదలైన జల్ జమీన్ జంగిల్ కొమరం భీమ్ ఉద్యమం నేటి తరం వరకు ఉద్యమం కొనసాగుతూనే ఉంది. ఆదివాసీలు అన్యాయానికి గురవుతూనే ఉన్నారు. ఆదివాసుల హక్కులు చట్టాలు దశాబ్దాల కాలాలపాటు నిర్వీర్యం అవుతూనే ఉన్నాయి. ఈ కార్యక్రమంలో ఆదివాసీల బ్రతుకులు మారేది ఎప్పుడు,ఆదివాసి జాతులు స్వేచ్ఛగా జీవించేది ఎప్పుడు అంటూ ఆదివాసి ఐక్య సంఘాల నాయకులు పాయం జానకిరావు, దెబ్బకట్ల సుమన్, సిద్ధబోయిన సర్వేశ్వరరావు, బోదేబోయిన సురేష్ ,తల్లడి నాని బాబు, డాక్టర్ కొమరం మహేందర్, తొర్రం సంతోష్, చాప లక్ష్మాన్, పాయం వెణు నాయకులు ప్రభుత్వాలపై ఆక్రోశిస్తున్నారు. పాలక ప్రభుత్వాలు ఫిఫ్త్ షెడ్యూల్ ప్రాంతం అడ్మినిస్ట్రేషన్ పూర్తిగా ఇంప్లిమెంటేషన్ చేస్తే ఆదివాసి హక్కులకు, ఆదివాసీల చట్టాలకు,రక్షణగా ఉంటూ ఆదివాసీల అభివృద్ధికి తోడ్పాటును అందిస్తుందని ఆదివాసి మేధావులు, ఆదివాసి నాయకులు, ఆశా భావం వ్యక్తం చేస్తున్నారు.

# విద్యార్థులకు పోలీస్ విధులపై అవగాహన...

**-ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్‌లో ఎస్సై సిరిసిల్ల అశోక్ ఆధ్వర్యంలో ఓపెన్ హౌస్ కార్యక్రమం...**

**ఇల్లంతకుంట,అక్టోబర్ 22 (మన వార్త ప్రతినిధి):**ఇల్లంతకుంట మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో



బుధవారం ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక ఎస్సై సిరిసిల్ల అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించగా,వాణి కేతన్,కేరళ మోడల్ స్కూల్‌లకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా జిల్లా ఎస్పీ మహేష్ బి.గీతే ఐపీఎస్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టారు. విద్యార్థులకు పోలీస్ శాఖ పనితీరు,పోలీస్‌ల విధులు,స్టేషన్‌లో ఫిర్యాదులు స్వీకరించే విధానం,ఎఫ్ఐఆర్ నమోదు ప్రక్రియ, లోవిచారణ విధానం వంటి అంశాలను ఎస్సై సిరిసిల్ల అశోక్ వివరించారు. అదేవిధంగా డ్రంక్ అండ్ డ్రైవ్, 100 డయల్ సేవలు,ప్రజల భద్రత కోసం పోలీసులు తీసుకుంటున్న చర్యల గురించి కూడా అవగాహన కల్పించారు. విద్యార్థులు పోలీస్ స్టేషన్ పర్యటనలో భాగంగా వివిధ విభాగాలను పరిశీలించి ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# మేడారం మహాజాతర ఏర్పాట్లపై సమీక్షా సమావేశం

**హైదరాబాద్ అక్టోబర్ 22 మనవార్త** మేడారం మహాజాతర ఏర్పాట్లపై బుధవారం రోజున సచివాలయంలో గిరిజన సంక్షేమ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ సబ్యసాచి ఘోష్ సమీక్షా సమావేశం నిర్వహించారు. మేడారం జాతరకి గిరిజన సంక్షేమ శాఖ రూ. 150 కోట్లు మంజూరు చేయగా అందులో రూ. 90 కోట్లు సివిల్ వర్క్స్



కు, రూ. 60.కోట్లు నాన్ సివిల్ వర్క్స్ కు ఉద్దేశించారు. ఈ సమావేశంలో సివిల్ వర్క్స్ స్టేటస్, నాన్ సివిల్ వర్క్స్ యాక్షన్ ప్లాన్ మీద సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్యసాచి ఘోష్ ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.తో కలిసి మాట్లాడుతూ మేడారం జాతర ఏర్పాట్లను మొత్తం 8 జోన్లు, 31 సెక్టార్లుగా విభజించినట్లు తెలిపారు. జోన్ 3 జంపన్న వాగు ప్రాంతంగా నిర్ణయించబడింది. జాతర సమయంలో 10 నుండి 12 వేలమంది పోలీసు సిబ్బంది విధుల్లో పాల్గొననున్నారు. ప్రతి జోన్‌కు ఒక జోనల్ ఆఫీసర్ను నియమించ నున్నారు. 24 శాశ్వత టవర్స్, 20 సెల్-ఆన్-వీల్స్, 350 వై-ఫై పాయింట్లు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. కోర్ రూట్లు,పార్కింగ్ ప్రదేశాలను గుర్తించారు. మొత్తం 49 పార్కింగ్ ప్రదేశాలు (1050 ఎకరాలు) గుర్తించబడి, దాదాపు 4.5 నుండి 6 లక్షల వాహనాలు నిలిపే సదుపాయం కల్పించబడుతుంది. ఈ ఏర్పాట్లు నవంబర్ 30 నాటికి పూర్తవుతాయని తెలిపారు. అటవీ శాఖ ఆధ్వర్యంలో 24o9 ఫారెస్ట్ రోడ్లు (కచ్చా నుండి డబుల్ లేన్) రూపంలో అభివృద్ధి చేస్తున్నారు. వీటిలో భాగంగా వైల్డ్ లైఫ్ శాంక్చువరీలోని రహదారులు కూడా చేర్చబడ్డాయి. ఆర్ అండ్ బీ శాఖ ద్వారా 42 కోట్లతో ఆలయం చుట్టూ రహదారులు,92 కోట్లతో ప్రధాన రహదారులు నిర్మించబడుతున్నాయి. జాతర సమయానికి ముందు, మధ్య, తరువాత ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు ప్రత్యేక జాతర సందర్శనలు చేపట్టనున్నట్లు తెలిపారు. జంపన్న వాగు వద్ద తాత్కాలిక రహదారి కూలిపోయిన కారణంగా మరమ్మత్తు పనులు వేగంగా జరుగుతున్నాయి. 517 బోరుపాయింట్లు,నీటి వనరులు, 250 కిలోమీటర్ల రహదారులపై లైటింగ్ పనులు జరుగుతున్నాయి. స్థానికుల సహకారంతో 6 స్లాటర్ సెంటర్లు ఏర్పాటు చేయబడ్డాయి. జంపన్న వాగు పునరుద్ధరణ పనులు సాగిస్తున్నట్లు ఇరిగేషన్ శాఖ అధికారులు తెలిపారు. 9,111 విద్యుత్ స్తంభాలు, 259 ట్రాన్స్ఫార్మర్లు అమర్చే పనులు విద్యుత్ శాఖ చేపట్టింది. జాతర ప్రాంతమంతా ఎండోమెంట్స్ శాఖ ఆధ్వర్యంలో ప్రకాశ ఏర్పాట్లు (ఇల్యూమినేషన్) చేయనున్నారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి, ప్రపంచ ప్రసిద్ధి గాంచిన మేడారం సమ్మక్క సారలమ్మ జాతర విజయవంతంగా జరిగేలా ఏర్పాట్లు పూర్తి చేయాలని సబ్యసాచి ఘోష్ ఆదేశించారు. ఈ సమావేశంలో లా అండ్ ఆర్డర్ అడిషనల్ డీజీపీ మహేష్ భగత్, ములుగు, వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు, ములుగు ఎస్పీ, ఐ టి డి ఏ పి ఓ చిత్ర మిశ్రా, డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, ఎలక్ట్రిసిటీ సీఎండీ వరుణ్ రెడ్డి, సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ ప్రియాంక, ఇతర సంబంధిత శాఖల ఉన్నతాధికారులు పాల్గొని తమ తమ ఇన్పుట్ అందించారు.

# ఆలయఫౌండేషన్ సహకారంతో బాధితుని జైపూర్ ఫుట్ అందజేత..



**జమ్మికుంట, అక్టోబర్ 22( మన వార్త ప్రతినిధి):**జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని రామన్న పల్లె కు చెందిన పురెల్ల రాజయ్య కు ప్రమాదవశాత్తు తన కుడికాలు కోల్పోయి ఆలయఫౌండేషన్ కో ఆర్డినేటర్ గాదె గుణసాగర్ ను సంప్రదించగా ఆలయఫౌండేషన్ మార్గదర్శకులు పరికిపండ్ల నరహరి ఐఏఎస్ అధికారి చొరవతో అతనికి శ్రీ భగవాన్ మహవీర్ ట్రస్ట్ హైదరాబాద్ వారి సౌజన్యంతో తనకు జైపూర్ ఫుట్ ను అందజేశారు. సహకారాన్ని అందించిన ఆలయఫౌండేషన్ నరహరికి బాధితుడు ధన్యవాదాలు తెలిపారు. మధ్యప్రదేశ్ రాష్ట్ర క్యాడర్ లో వుంటూ ఫౌండేషన్ నిర్వాహకులు నరహరి సహకారంతో ఆలయఫౌండేషన్ గత పది సంవత్సరాలుగా ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్ జిల్లాలలో విద్యా, వైద్యం, ఉపాధి కార్యక్రమాలను చేస్తున్నామని,తలసేమియా వ్యాధి గ్రస్తుల చిన్నారుల కోసం రక్తదాన శిబిరాలు,మారుమూల గ్రామాలలో ఉచిత వైద్య శిబిరాలతో పాటు నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు, ఏజెన్సీ ప్రాంతాలలో ఉచిత కంటి శిబిరాలు, వికలాంగులకు ప్రత్యేకంగా క్యాంపు లను ఏర్పాటు చేస్తున్నామని ఫౌండేషన్ కోఆర్డినేటర్ గునసాగర్ తెలిపారు.

# వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్ కార్యక్రమం

**-అమర పోలీసు వీరుల త్యాగాలు అందరికీ స్ఫూర్తిదాయకం వేములవాడ రూరల్ ఎస్సై వెంకట్రాజం...**

**-అమరుల త్యాగఫలం వలనే మనం ఈరోజు స్వేచ్ఛ స్వతంత్రంగా జీవిస్తున్నాం-వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాన్.....**

**వేములవాడ అక్టోబర్ 22 ( మన వార్త ప్రతినిధి)**పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (ఫ్లాగ్ డే) కార్యక్రమాల్లో భాగంగా



వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ లో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది అని,చెక్కపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఓపెన్ హౌస్ కార్యక్రమంలో పాల్గొన్నారు అని రూరల్ ఎస్ ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు పోలీసు చట్టాల గురించి, సీసీ కెమెరాల వల్ల కలిగే ఉపయోగాల గురించి, ఫింగర్ ప్రింట్ డివైస్, ట్రాఫిక్ ఎక్విప్మెంట్, ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి మరియు సైబర్ నేరాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వేములవాడ రూరల్ ఎస్సై వెంకట్రాజం మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల త్యాగాల గురించి విద్యార్థిని విద్యార్థులకు వివరించారు మరియు ప్రతి ఒక్కరూ చట్టాన్ని గౌరవించాలని మరియు రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాలను అరికట్టాలని సైబర్ నేరాల వలలో పడకుండా తీసుకోవలసిన జాగ్రత్త చర్యల గురించి విద్యార్థినీ విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు ఉత్సహకంగా పాల్గొన్నారు. గంజాయి,డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల గురించి, డయల్ 100, సైబర్ నేరం జరగగానే 1930 టోల్ ఫ్రీ నెంబర్ ల గురించి కూడా అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వేములవాడ రూరల్ మండల విద్యాధికారి కిషన్, ఉపాధ్యాయులు,వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది ఏ ఎస్ ఐ మజీద్, బాపు రెడ్డి హెడ్ కానిస్టేబుల్, రిసెప్షన్ కానిస్టేబుల్ శంకర్, సైబర్ క్రైమ్ కానిస్టేబుల్ రాజశేఖర్, అసిస్టెంట్ రైటర్ లహరి ప్రియా తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను పట్టుకున్న పోలీసులు.. పోలీస్ స్టేషన్ కు తరలింపు..



**వీణవంక, విలేకరి (అక్టోబర్ 22, మన వార్త విలేకరి) :** వీణవంక మండలం కోర్కల్ మానేరు వాగు నుంచి అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిఎస్ 02 యుడి 3614, టిఎస్ 02 యుసి 8749, టిఎస్ 02 యుడి 8216, టిఎస్ 02 యూఈ 1394 నెంబర్లు గల నాలుగు ట్రాక్టర్లను పట్టుకున్నట్లు బుధవారం వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి తెలిపారు. ట్రాక్టర్లను స్టేషన్ కు తరలించి ట్రాక్టర్ యజమానులు ఐన అంబాల రాజ్ కుమార్ తండ్రి రాజయ్య, పాశల సతీష్ తండ్రి రాజయ్య, ఎల్కపల్లి రాహుల్ తండ్రి ఓదెలు, బండ అరవింద్ తండ్రి వెంకటేశ్వర్లు గ్రామం కోర్కల్ ల పై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఇసుక టోకెన్లు అందజేస్తుందని, అయిన కొంతమంది అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారని, అటువంటి వారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్సై ఆవుల తిరుపతి తెలిపారు.

# మధిరలో త్వరలో సీసీఐ కేంద్రం ప్రారంభిస్తాం...



**-మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు...**

**మధిర,అక్టోబర్ 22(మన వార్త):** పత్తి రైతులు 'కపాస్ కిసాన్ యాప్'లో తమ పేర్లు నమోదు చేసుకోవాలని మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు కోరారు. బుధవారం మార్కెట్ యార్డ్ లో ఏర్పాటు చేసిన విలేఖరి సమావేశంలో ఆయన మాట్లాడారు. త్వరలో మధిరలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(సీసీఐ)కేంద్రాన్ని ప్రారంభిస్తామన్నారు. తేమ విషయంలోనూ 8 శాతం నుండి 12 శాతం వరకు మాత్రమే అనుమతి ఇస్తామన్నారు. మధిర, బోనకల్,ఎర్రుపాలెం మండలాల్లో ఈసారి రైతులు 40,943 ఎకరాల్లో పత్తి సాగు చేశారన్నారు. మూడు మండలాల్లో 21,830 మంది రైతులు ఉన్నారని పత్తి సాగు రైతు లందరూ స్లాట్ బుక్ చేసుకోవాలని సూచించారు. అలాగే ధాన్యం కొనుగోళ్లకు మూడు మండలాల్లో 42 కేంద్రాల్లో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వర్షాలకు దాన్యం తడవకుండా టార్పాలిన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సెక్రటరీ చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, పాలక మండలి సభ్యులు అయిలూరి సత్యనారాయణ రెడ్డి, కర్నాటి రామారావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్, తూములూరి రాజా, బానోతు రమణ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# న్యాయమూర్తిని మర్యాదపూర్వకంగా కలిసిన బార్ కార్యవర్గం



**-శాలువాతో సన్మానించి, పూల మొక్క అందజేత...**

**-బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం ....**

**వేములవాడ అక్టోబర్ 22 (మన వార్త ప్రతినిధి)** వేములవాడ జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు న్యాయమూర్తి జ్యోతిర్మయి ఆరు నెలల కాలం మెటర్నిటీ సెలవులో వెళ్లి, నేడు తిరిగి మళ్ళీ బాధ్యతలు చేపట్టడంతో బుధవారం బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం ఆధ్వర్యంలో కార్యవర్గం మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందించి శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ బెంచ్ కు బార్ కు మధ్య సత్సంబంధాలు బలంగా ఉండాలని, న్యాయవాదులకు ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణరెడ్డి, ఉపాధ్యక్షులు కటకం జనార్ధన్, స్పోర్ట్స్ కల్చరల్ సెక్రటరీ గుజ్జే మనోహర్, సీనియర్ ఈసీ మెంబర్ కనికరపు శ్రీనివాస్, లేడీ రిప్రజెంటివ్ జక్కుల పద్మ, జూనియర్ ఈసీ మెంబర్లు యమ తిరుపతి, బూర సరిత ఉన్నారు.

# తహసీల్దార్ పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలి...



**-చెల్పూరి రాము...**

**జమ్మికుంట, అక్టోబర్ 22( మన వార్త ప్రతినిధి):**విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఇల్లందకుంట మండల తాసిల్దార్ పై శాఖపరమైన చర్యలు తీసుకోవాలి సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చెల్పూరి రాము డిమాండ్ చేశారు. బుధవారం రోజున తాసిల్దార్ కార్యాలయం ముందు సిపిఎం మండల కార్యదర్శి రాము డిమాండ్ చేశారు. ఇల్లందకుంట మండల తాసిల్దార్ మధ్యాహ్నం 12 గంటలు దాటుతున్నా కార్యాలయానికి రావడంలేదని,సమయ పాలన లేకుండా ఇష్టం వచ్చినప్పుడు వస్తున్నారని ఆరోపించారు. దీనితో తాసిల్దార్ కార్యాలయానికి వివిధ పనుల కోసం వచ్చే ప్రజలు గంటల తరబడి వేచి చూస్తూ ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. రిజిస్ట్రేషన్స్ ఉంటే ఉదయాన్నే వస్తున్నారు. రిజిస్ట్రేషన్ లేకుంటే ఆఫీసుకు ఎప్పుడొస్తారో ఎవ్వరికీ తెలియదని అంతా తన ఇష్టానుసారంగా విధులకు హాజరవుతున్నారని అన్నారు. విధుల పట్ల ప్రజల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న తాసిల్దార్ పైన ఉన్నంత అధికారులు స్పందించి శాఖపరమైన చట్టపురమైన చర్యలు తీసుకోవాలని, లేనియెడల జిల్లా కలెక్టర్ కు, ఉన్నంత అధికారులకు ఫిర్యాదు చేస్తామని అన్నారు.

# ఆకాశదీపం..పితృదేవతలకు మార్గం...



**మల్యాల, అక్టోబర్ 22(మన వార్త ప్రతినిధి)** శివుడికి ఎంతో ప్రీతిపాత్రమైన కార్తీక మాసాన్ని పురస్కరించుకొని మల్యాల శ్రీ భక్త మార్కండేయ దేవాలయ ఆవరణలోని ధ్వజస్తంభానికి బుధవారం ఆకాశ దీపాన్ని వెలిగించారు. కార్తీకమాసం ప్రారంభం నుంచి పితృదేవతలంతా ఆకాశమార్గాన తమ లోకాలకు ప్రయాణం చేస్తారనీ, ఆ సమయంలో వారికి త్రోవ సరిగ్గా కనిపించడం కోసం ఆకాశదీపాన్ని వెలిగిస్తారని ఆలయ పురోహితులు కృష్ణకాంత్ పేర్కొన్నారు. కాగా, ఈ దీపాన్ని చూసిన మనకు ఎంతో పుణ్యం లభిస్తుందన్నారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు బోడ గోవర్ధన్, తాటిపాముల రాజేందర్, బండారి అశోక్, కుసుమ రాజు, దూస దేవరాజం తదితరులు పాల్గొన్నారు.

# 'నేషనల్ క్రష్' రష్మిక కెరీర్‌లో మరో భారీ హిట్!

## 'థామా' జోరు: రెండు రోజుల్లో 40 కోట్లకు పైగా వసూళ్లు



ప్రముఖ నటి, నేషనల్ క్రష్ రష్మిక మందన్న ప్రధాన పాత్రలో నటించిన హారర్-కామెడీ చిత్రం 'థామా' బాక్సాఫీస్ వద్ద తనదైన ముద్ర వేస్తోంది. దీపావళి పండుగ సందర్భంగా అక్టోబర్ 21న విడుదలైన ఈ సినిమా, తొలి రెండు రోజుల్లోనే ఊహించని వసూళ్లతో రష్మిక కెరీర్‌లో మరో భారీ హిట్‌గా నిలిచేందుకు సిద్ధమవుతోంది. దర్శకుడు ఆదిత్య సర్పోద్దార్ రూపొందించిన ఈ చిత్రంలో ఆయుష్మాన్ ఖురానా హీరోగా నటించగా, రష్మిక 'తడకా' అనే కీలకమైన పాత్రలో కనిపించింది. ఈ చిత్రం విడుదలైన తొలి రోజునే (మంగళవారం) దేశవ్యాప్తంగా ?24 కోట్లకు పైగా నెట్ కలెక్షన్లు సాధించినట్లుగా ట్రేడ్ వర్గాలు వెల్లడించాయి. ఈ ఓపెనింగ్, ఈ ఏడాది రష్మిక నటించిన సినిమాల్లో రెండో అతిపెద్ద ఓపెనింగ్గా నిలిచింది. అంతేకాక, హీరో ఆయుష్మాన్ ఖురానా కెరీర్‌లోనే ఇది అతిపెద్ద తొలిరోజు వసూళ్లు కావడం విశేషం. తెలుగు రాష్ట్రాల్లో కూడా ఈ సినిమాకు డీసెంట్ ఆక్యుపెన్సీ లభించింది. రెండు రోజుల్లో 40 కోట్ల మార్క్ తొలిరోజు భారీ వసూళ్ల తర్వాత, రెండో రోజు (బుధవారం) కొంత పోటీ ఉన్నప్పటికీ, 'థామా' తన జోరును కొనసాగించింది. రెండో రోజు ఈ సినిమా ?15 నుంచి ?20 కోట్ల మధ్య కలెక్షన్లు సాధించి ఉండవచ్చునని ట్రేడ్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఈ లెక్కన, రెండు రోజుల్లోనే ఈ చిత్రం యొక్క మొత్తం వసూళ్లు ?40 కోట్ల మార్క్‌ను దాటినట్లు తెలుస్తోంది. పండుగ సెలవుల అడ్వాంటేజ్‌తో పాటు, మాడాక్ హారర్-కామెడీ యూనివర్స్ క్రేజ్ కూడా సినిమా వసూళ్లకు బాగా ఉపయోగపడింది.రష్మికకు కలిసొచ్చిన హారర్-కామెడీ 'యానిమల్', 'ఛావా' వంటి భారీ హిట్ల తర్వాత రష్మికకు దేశవ్యాప్తంగా అద్భుతమైన ఫాలోయింగ్ ఏర్పడింది. ఈ సినిమాలో ఆమె నటన, ముఖ్యంగా ఆమె గ్లామర్ మరియు యాక్షన్ సీక్వెన్స్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ భారీ ఓపెనింగ్ వసూళ్లు, కేవలం హీరో క్రేజ్‌పైనే కాకుండా, రష్మిక మందన్న పాన్-ఇండియా స్టార్‌డమ్‌పై కూడా ఆధారపడి ఉన్నాయని సినీ విశ్లేషకులు చెబుతున్నారు. వారాంతానికి ముందే ఈ సినిమా ?50 కోట్ల క్లబ్‌లో చేరే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి.

# స్పోర్ట్స్ డెస్టినేషన్‌గా భారత్

## 2030 కామన్వెల్త్ గేమ్స్‌తో దేశ క్రీడా భవిష్యత్తులో కీలక మలుపు!



భారతదేశానికి క్రీడారంగంలో మరో చారిత్రక ఘట్టం ఆవిష్కృతం కాబోతోంది. ప్రతిష్టాత్మక శతాబ్ది కామన్వెల్త్ క్రీడలు 2030వ సంవత్సరంలో గుజరాత్‌లోని అహ్మదాబాద్ నగరంలో జరగడానికి రంగం సిద్ధమైంది. 2010లో ఢిల్లీలో నిర్వహించిన తర్వాత, దాదాపు రెండు దశాబ్దాల సుదీర్ఘ విరామం తర్వాత ఈ అంతర్జాతీయ క్రీడా సంబరాన్ని భారత్ మరోసారి నిర్వహించడం దేశ క్రీడా భవిష్యత్తుకు ఒక ముఖ్యమైన ముందడుగుగా పరిగణించబడుతోంది. 2030 కామన్వెల్త్ క్రీడలు కేవలం ఒక క్రీడా ఈవెంట్ మాత్రమే కాదు. ప్రపంచ క్రీడా పటంలో భారతదేశాన్ని ఒక నమ్మకమైన, శక్తివంతమైన లిలి'క్రీడా గమ్యస్థానం' గా మార్చేందుకు దక్కిన గొప్ప అవకాశం ఇది. క్రీడా పర్యాటకాన్ని పెంచడానికి, ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడులను ఆకర్షించడానికి మరియు యువతలో క్రీడా స్ఫూర్తిని నింపడానికి ఈ ఈవెంట్ ఒక కీలక వేదిక కానుంది. 2036 ఒలింపిక్స్‌కు బలమైన పునాది ప్రస్తుతం ప్రపంచ క్రీడా వేదికపై భారత్‌కు ఈ భారీ అవకాశం దక్కడానికి ప్రధాన కారణం, దేశంలో క్రీడా మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంపై ప్రభుత్వం చూపుతున్న దృష్టి. ముఖ్యంగా, 2036లో జరిగే ఒలింపిక్ క్రీడలకు ఆతిథ్యం ఇవ్వాలనే భారతదేశ ఆశయానికి, 2030 కామన్వెల్త్ క్రీడలు ఒక కీలకమైన మెట్టుగా నిలవనున్నాయి. ఈ మెగా ఈవెంట్‌ను అత్యుత్తమ ప్రమాణాలతో విజయవంతంగా నిర్వహించగలిగితే, భారత్ తన ప్రపంచ స్థాయి ఈవెంట్ నిర్వహణ సామర్థ్యాన్ని నిరూపించుకున్నట్టే. 2010లో ఢిల్లీలో కామన్వెల్త్ గేమ్స్ సందర్భంగా ఎదురైన సవాళ్లు, లోపాల నుంచి గుణపాఠం నేర్చుకొని, ఈసారి అత్యున్నత స్థాయి, పారదర్శకమైన నిర్వహణతో గేమ్స్‌ను ముందుకు తీసుకెళ్లడం అత్యవసరం. 2030 క్రీడల విజయవంతమైన నిర్వహణ, 2036 ఒలింపిక్స్ బిడ్‌కు బలమైన సాక్ష్యంగా, తిరుగులేని ఆధారంగా నిలిచి, అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీవిశ్వాసాన్ని చూరగొనే అవకాశం ఉంది. మొత్తంగా, 2030 కామన్వెల్త్ క్రీడల ఆతిథ్యం కేవలం ఒక క్రీడా పోటీ కాదు. అది భారతదేశ క్రీడా మౌలిక సదుపాయాలను ప్రపంచ స్థాయికి పెంచేందుకు, దేశ క్రీడా సంస్కృతిని మార్చేందుకు, మరియు ప్రపంచ క్రీడా పటంలో ఒక శక్తివంతమైన, నమ్మకమైన క్రీడా గమ్యస్థానంగా నిలబడేందుకు దక్కిన అద్భుతమైన చారిత్రక అవకాశం.

# నేచురల్ స్టార్ నాని కెరీర్ పీక్ స్టేజ్

## 'ది ప్యారడైజ్'తో అంతర్జాతీయ లక్ష్యం, సుజీత్‌తో మాస్ ఫైర్



నేచురల్ స్టార్ నాని ప్రస్తుతం తెలుగు సినిమాలోనే కాకుండా అంతర్జాతీయ స్థాయిలోనూ తన మార్కెట్‌ను విస్తరించే దిశగా అడుగులు వేస్తున్నారు. 'దసరా' వంటి భారీ బ్లాక్‌బస్టర్ తర్వాత, దర్శకుడు శ్రీకాంత్ ఓదెలతో నాని చేస్తున్న ప్రతిష్టాత్మక పాన్-వరల్డ్ చిత్రం 'ది ప్యారడైజ్' షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. 1980ల నాటి నేపథ్యంలో, అణగారిన వర్గాల పోరాటం ఇతివృత్తంగా తెరకెక్కుతున్న ఈ చిత్రం, నాని కెరీర్‌లోనే అత్యంత భారీ ప్రాజెక్టుగా నిలుస్తోంది. మార్చి 26, 2026న విడుదల కానున్న ఈ సినిమా కోసం ఏకంగా ?150 కోట్ల బడ్జెట్ కేటాయించినట్లు సమాచారం. ఈ సినిమాకు రగ్గడ్ లుక్‌లో ఉన్న నాని పాత్ర పేరు 'జడల్'. ఈ సినిమాను తెలుగు, హిందీతో సహా ఏకంగా ఎనిమిది భాషల్లో (ఇంగ్లీష్, స్పానిష్‌తో కలిపి) విడుదల చేయాలనే ప్రణాళికతో మేకర్స్ ఉన్నారు. 'ది ప్యారడైజ్' సినిమాపై అంచనాలు భారీగా పెరగడానికి మరో కారణం దానిలో నటిస్తున్న పవర్ఫుల్ క్యాస్టింగ్. ముఖ్యంగా, 'పుష్ప'తో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న నటుడు ఫహద్ ఫాసిల్ కీలక పాత్ర పోషిస్తున్నట్టు తెలుస్తోంది. అలాగే, ఈ చిత్రంలో బాలీవుడ్ నటుడు, డ్యాన్సర్ రాఘవ్ జుయాల్ విలన్‌గా నటిస్తున్నారు. ఇది రాఘవ్‌కు తెలుగులో తొలి చిత్రం. తన పాత్ర కోసం పూర్తిగా మేకోవర్ అవుతున్నట్లు రాఘవ్ ప్రకటించడంతో, నాని-రాఘవ్ మధ్య పోరాట సన్నివేశాలు ఉత్కంఠగా ఉండనున్నాయి. అంతేకాక, కలెక్షన్ కింగ్ మోహన్ బాబు కూడా ఒక ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారని సమాచారం. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రం ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది.నాని తదుపరి సినిమా కూడా సినీ వర్గాల్లో భారీ చర్చనీయాంశమైంది. పవన్ కళ్యాణ్ చిత్రంతో దేశవ్యాప్త విజయాన్ని అందుకున్న దర్శకుడు సుజీత్‌తో నాని కొత్త ప్రాజెక్ట్ ఇటీవల దసరా సందర్భంగా లాంఛనంగా ప్రారంభమైంది. దీనికి సంబంధించిన పూజా కార్యక్రమాలు హైదరాబాద్‌లో జరిగాయి. ఈ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌కు వర్కింగ్ టైటిల్‌గా 'బ్లడీ రోమియో' అనే పేరు ప్రచారంలో ఉంది. ఈ క్రేజీ కాంబోలో నానికి జోడీగా స్టార్ హీరోయిన్ పూజా హెగ్డే నటించే అవకాశం ఉందని తెలుస్తోంది. వెంకటేష్ దగ్గుబాటి ముఖ్య అతిథిగా హాజరైన ఈ ప్రారంభోత్సవం తర్వాత, ఈ చిత్రం రెగ్యులర్ షూటింగ్ దీపావళి తర్వాత మొదలుకానుందని మేకర్స్ ప్రకటించారు. 2026 చివర్లో ఈ సినిమా విడుదల అయ్యేలా ప్లాన్ చేస్తున్నారు. మరోవైపు, నాని నిర్మాతగా వ్యవహరిస్తూ హీరోగా నటిస్తున్న సస్పెన్స్ క్రైమ్ థ్రిల్లర్ సిరీస్ 'HIT: ది థర్డ్ కేస్' గురించి కూడా అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. దర్శకుడు శైలేష్ కొలను రూపొందిస్తున్న ఈ చిత్రంలో నాని 'అర్జున్ సర్కార్' అనే పోలీస్ అధికారి పాత్రలో నటిస్తున్నారు. ఈ సిరీస్‌లోని మునుపటి భాగం బాక్సాఫీస్ వద్ద ?100 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టడంతో, నానితో కూడిన ఈ మూడో భాగంపై అంచనాలు భారీగా ఉన్నాయి. ఈ సినిమా 2025లోనే ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. నాని ఈ సిరీస్‌కు హీరోగానే కాక, నిర్మాతగా కూడా వ్యవహరించడం విశేషం. మొత్తం మీద, నాని ప్రస్తుతం ఒకేసారి మూడు వైవిధ్యభరితమైన ప్రాజెక్టులతో ఫుల్ బిజీగా గడుపుతున్నారు. ఒకవైపు సామాజిక అంశాలతో కూడిన భారీ పాన్-వరల్డ్ ప్రాజెక్ట్ 'ది ప్యారడైజ్' షూటింగ్‌లో రగ్గడ్ లుక్‌లో ఉండగా, మరోవైపు సుజీత్ దర్శకత్వంలో మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌కు సిద్ధమవుతున్నారు. ఇంకోవైపు, 'HIT 3' వంటి క్రైమ్ థ్రిల్లర్‌తో ప్రేక్షకులను ఉత్కంఠకు గురిచేయనున్నారు. వైవిధ్యమైన పాత్రలు, భారీ ప్రాజెక్టులతో నాని కెరీర్ అత్యంత పీక్ స్టేజ్‌లో ఉందని, ఆయన రాబోయే సినిమాలు బాక్సాఫీస్ వద్ద కొత్త రికార్డులు సృష్టించడం ఖాయమని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# వరల్డ్ కప్ స్టార్ నడినే డీక్లెర్క్

## హాకీ, జావెలిన్ నుంచి క్రికెట్ ఫినిషర్‌గా అద్భుత ప్రయాణం



మహిళల వన్డే ప్రపంచ కప్‌లో దక్షిణాఫ్రికా జట్టు ప్రయాణం విజయవంతంగా కొనసాగుతోంది. అద్భుతమైన ఆటతీరుతో ప్రత్యర్థులకు వరుసగా చెక్ పెడుతూ, మొట్టమొదటి ఐసీసీ ట్రోఫీని గెలుచుకునే దిశగా ఈ సఫారీ జట్టు దూసుకుపోతోంది. ముఖ్యంగా, జట్టు ఒత్తిడిలో ఉన్న ప్రతిసారీ కొండంత బలంగా నిలబడుతున్నది ఒక్క ఆల్‌రౌండర్ మాత్రమే. ఆమే నడినే డీక్లెర్క్. విధ్వంసక బ్యాటింగ్‌తో చెలరేగుతూ, అలవోకగా సిక్సర్లు బాదేస్తూ, ఒంటిచేత్తో జట్టుకు భారీ స్కోర్లు అందిస్తున్న ఈ ఫినిషర్, ప్రస్తుతం దక్షిణాఫ్రికాకు ట్రంప్ కార్డ్‌గా మారింది. టీనేజ్ వయసులో ఈ యంగ్‌స్టర్ హాకీ మరియు జావెలిన్ త్రో వంటి క్రీడల్లో అద్భుతంగా రాణించింది. ఒకప్పుడు మైదానంలో స్టిక్‌తో మెరుపు వేగాన్ని, చేతిలో జావెలిన్‌తో దూకుడును ప్రదర్శించిన డీక్లెర్క్, ఇప్పుడు క్రికెట్ బ్యాట్‌తో లిలి'వండర్ గర్ల్'లిలిగా నిరూపించుకుంటోంది. 2017లో భారత జట్టుపైనే అంతర్జాతీయ క్రికెట్‌లోకి అరంగేట్రం చేసిన డీక్లెర్క్ ప్రధాన బలం ఆమె పవర్ హిట్టింగ్. అలవోకగా సిక్సర్లు కొట్టడం, ఒత్తిడిలోనూ ప్రశాంతంగా పరుగులు రాబట్టడం ఈ యువ క్రికెటర్ ప్రత్యేకత. జాతీయ జట్టుకు ఎంపికవ్వడమే గొప్ప అనుకుంటే, అంతర్జాతీయ వేదికల్లో దేశానికి గెలుపు అందించడం మహోన్నతమైన విషయం. ప్రస్తుతం ప్రపంచ కప్‌లో నడినే డీక్లెర్క్ తమ దేశ ప్రజలు గర్వపడేలా ఆడుతోంది. భారత్‌పై మెరుపు అర్ధ సెంచరీతో మొదలైన ఆమె పరుగుల ప్రవాహం, పాకిస్థాన్‌పై సుడిగాలి ఇన్నింగ్స్ వరకూ నిరాటంకంగా కొనసాగుతూ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. మూడేళ్ల తర్వాత టీ20 వరల్డ్ కప్‌లో కూడా అద్భుతంగా రాణించిన తను, 2023లో పాకిస్థాన్‌పై జరిగిన సిరీస్‌లో ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డును గెలుచుకుంది. బిగ్‌బాష్ లీగ్, ది హండ్రెడ్, డబ్ల్యూపీఎల్ వంటి ప్రపంచవ్యాప్త ఫ్రాంచైజీ క్రికెట్‌లోనూ దుమ్మురేపుతున్న డీక్లెర్క్, పదమూడో సీజన్ మహిళల వరల్డ్ కప్‌లో దక్షిణాఫ్రికాకు అత్యంత కీలకమైన ఆటగాడిగా మారింది. క్లిష్ట సమయాల్లో జట్టును విజయతీరాలకు చేర్చే ఆమె సామర్థ్యం, దక్షిణాఫ్రికాకు తొలి ఐసీసీ టైటిల్‌ను అందించే ప్రయత్నంలో కీలకమవుతుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,** Email:Mana vaartha tg. Daily@gmail.com